


# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

గురువారం 16, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు


2 లో..



## ప్రపంచాన్ని ఆకర్షించేలా అంజన్న

# ఆలయం

**జగిత్యాల బ్యూరో,మల్యాల ప్రభాతవార్త :** ప్రపంచాన్ని ఆకర్షించేలా ఆగమ శాస్త్ర పద్ధతిలో కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణాలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు దేవాలయ అభివృద్ధిలో భాగంగా సిఎంకేసీఆర్ బుధవారం హైదరాబాద్ నుండి బయలుదేరి కొడిమ్యాల మండలం జెఎన్టీయు కాలేజి సమీపంలోకి హెలిప్యాడ్‌లో చేరుకొని అక్కడి నుండి ప్రత్యేక వాహనం ద్వారా కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానానికి చేరుకున్నాక ఆలయ వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందించి, సన్మానించి, ఆంజనేయ స్వామి ఫోటోను అందించారు. కొండగట్టు దేవాలయ పరిసర ప్రాంతాలను పరిశీలించి వాటి విశిష్టత తెలుసుకున్నారు. అంజన్న సన్నిధిలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశాన్ని సిఎం కేసీఆర్ నిర్వహించారు.



800 ఎకరాల్లో ఆలయ నిర్మాణాలు

నిర్మాణానికి రూ.500 నుండి రూ.1000 కోట్లు వరకు కేటాయిస్తా

భారతదేశంలోని గొప్ప దేవాలయంగా ఆంజనేయ స్వామి దేవాలయం

దేశంలో ఎక్కడలేని విధంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు జరగాలి

అంజనాద్రి పేరుతో వేద పాఠశాల నిర్మించాలి

దేవాలయాన్ని ఆగమ శ్త్రాస పద్ధతిలో నిర్మాణాలు చేపట్టాలి

యాదాద్రి తరహాలో కొండగట్టు ఆలయ నిర్మాణాలు ఉండాలి

రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు





### బిఆర్ఎస్, కాంగ్రెస్, కమ్యునిస్టులు, ఎంఐఎం పార్టీలు

## ఒకే గూటి పక్షులు

**బీజేపీ శక్తి కేంద్ర స్ట్రీట్ కార్నర్ సమావేశాలకు అపూర్వ స్పందన**

**బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్**

2వ పేజీలో...

**కరీంనగర్ ప్రభాత వార్త:** రోజు రోజుకీ రాష్ట్రంలో రాజకీయాలు రవత్తరంగా మారుతున్నాయని బిఆర్ఎస్, కాంగ్రెస్, కమ్యునిస్టులు, ఎంఐఎం పార్టీలు ఒకే గూటి పక్షులని నేటి రాజకీయాలను గమనిస్తే అర్థం అవుతుందని బిజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు.




### గ్రామీణ ప్రాంతంల్లో అభివృద్ధి పనులు

## సకాలంలో పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో మంజూరు చేసిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు.



2లో...





# ప్రపంచాన్ని ఆకర్షించేలా అంజన్న ఆలయం

మొదటి పేజీ తరువాయి...

ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు కొప్పుల ఈశ్వర్,ఇంద్రకరణ్‌రెడ్డి,గంగుల కమలాకర్,ఎంపి దివకొండ దామోదర్‌రావు,ప్రణాళికా సంఘం ఉపాధ్యాక్షుడు వినోద్‌కుమార్,స్థానిక ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో పాటు,ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్,బాల్క సుమన్,జీవన్‌రెడ్డి,సంజయ్,కె.విద్యాసాగర్‌రావు,కోరుకంటి చందర్,మండలి చీఫ్ విఫ్ భాను ప్రసాదరావు,ఎమ్మెల్సీ ఎల్.రమణ,మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు,ఎఫ్‌డిసి చైర్మన్ రవీందర్ సింగ్,డిసిసిబి చైర్మన్ అల్లోల శ్రీకాంత్‌రెడ్డి,గెల్లు శ్రీనివాస్ యాదవ్,సిఎంఓ అధికారులు భూపాల్‌రెడ్డి, స్మితా సబర్వాల్,ఆర్ అండ్ బి అధికారులు గణపతిరెడ్డి, రవీంధర్‌రావు,మిషన్ భగీరథ ఈఎన్సీ కృపాకర్‌రెడ్డి,కలెక్టర్ యాస్మిన్ బాషా,ఆలయ స్తపతి ఆనందర్‌సాయి, వాస్తు సలహాదారు సుద్దాల సుధాకర్ తేజ,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, దేవాదాయ శాఖ అధికారులు,ఆలయ ఈవో వెంకటేష్ పాల్గొన్నారు.

**సమీక్ష సమావేశంలో సిఎం మాట్లాడుతూ....** దేవాలయాన్ని భక్తుల అవసరాలకు అనుగుణంగా విస్తరించడానికి సేకరించాల్సిన భూములు,సంబంధించిన అంశాలపై లోకేషన్ మ్యాపుతో పూర్తిగా సిఎం కెసిఆర్ పరిశీలించారు.ఈ సందర్బంగా కొండగట్టు అంజన్న స్థల పురాణం గురించి సిఎం కెసిఆరే స్వయంగా అధికారులకు వివరించారు.వైష్ణవ సాంప్రదాయాన్ని అనుసరించి ఆలయ పునర్నిర్మాణానికి,అభివృద్ధిని చేపట్టనున్నట్లు సిఎం స్పష్టం చేశారు. నిధులకు ఎలాంటి కొరత లేదని,రూ.1000 కోట్లు కేటాయించేందుకు సిద్ధమని చెప్పారు.యాదగిరి గుట్ట ఆలయ నిర్మాణం సమయంలో చేపట్టిన సూక్ష్మ పరిశీలన,విస్తృతస్థాయి సమావేశాల మాదిరి అంజన్న ఆలయ పునర్నిర్మాణం,అభివృద్ధి పనులను కూడా చేపడుతామని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు.ఆగమ శాస్త్ర నియమాలను అనుసరించి గర్భాలయం మినహా ఆలయాన్ని విస్తరించాలని సిఎం ఆదేశించారు.ఆగమ శాస్త్ర నియమాలను అనుసరించి మూల విరాట్టును ముట్టుకోకుండా ఆలయ విస్తరణ సాగాలన్నారు.వాస్తు నియమాల ప్రకారం ఏ నిర్మాణాన్ని ఎక్కడ చేపట్టాలో నిర్ణయించుకోవాలన్నారు.ఏటా లక్ష మంది దీక్షాపరులు దీక్ష చేపడతారని,వారికి అన్ని సౌకర్యాలతో కూడిన వసతులను ఏర్పాటు చేయాలన్న సిఎం,మంగళవారం,శని,ఆదివారాల్లో రద్దీ సమయాలతో పాటు,హనుమాన్ జయంతి,ఇతర పండుగల సందర్బాల్లో భక్తుల తాకిడి తట్టుకునేలా నిర్మాణం చేపట్టాలని సిఎం సూచించారు.ప్రస్తుతం వస్తున్న భక్తులతో పాటు,ఆలయ అభివృద్ధి తర్వాత పెరగనున్న రద్దీకి అనుగుణంగా సౌకర్యాలు అందించేలా నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులను సిఎం కెసిఆర్ ఆదేశించారు.క్యూలైన్ల నిర్మాణం,ఎంతమంది భక్తులు వచ్చినా ఇబ్బందులు కలగకుండా,రవాణా సౌకర్యాలు,విశాలమైన ప్రధాన ద్వారం ఏర్పాటు చేయాలని సూచించారు.హనుమాన్ జయంతికి సగం భారతదేశం కొండగట్టు అంజన్న వైపు మరలేలా నిర్మాణం ఉండాలన్నారు. గుట్టలపై నుంచి సహజంగా ప్రవహించే నీటి ప్రవాహం సంతులోని లొద్దిలో నీటి లభ్యత గురించి,దాని అభివృద్ధి గురించి సీఎం చర్చించారు.గుట్ట చుట్టూ ఉన్న చెరువుల గురించి ఇరిగేషన్ అధికారులతో సిఎం ఆరా తీశారు.మిషన్ భగీరథ వచ్చిన తర్వాత కొండగట్టులో నీటి బాధ తప్పిందని సిఎంకు అధికారులు వివరించారు.గుట్ట మీద కాటేజిల నిర్మాణానికి దాతలను ఆహ్మానించాలన్న సిఎం ఇప్పటికే శ్వేత గ్రానైట్స్ వారు నిర్మించి కాటేజ్ విస్తరణలో పోతున్నందున దాన్ని తిరిగి నిర్మిస్తామని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.దానికి తగిన స్థలాన్ని కేటాయించాలని కోరారు.అందుకు సిఎం గంగుల కమలాకర్‌ను అభినందించారు.సుమారు 750-850 ఎకరాల్లో ఆలయ అభివృద్ధి,విస్తరణ పనులు చేయాలని,పెద్దగోడ,పార్కింగ్, పుష్కరిణి,అన్నదాన సత్రం,కోనేరును,కళ్యాణ కట్ట దగ్గర పుష్కరణీలు ఏర్పాటు చేయాలన్నారు.కళ్యాణ కట్ట పుష్కరణి పక్క పక్కన ఉండటంతో పాటు స్త్రీలు,పురుషులకు ప్రత్యేక పుష్కరిణులు ఏర్పాటు చేయాలన్నారు. ఆధ్యాత్మిక పర్యాటకుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేయాలని టూరిజం శాఖ ఎండి మనోహర్ రావును సిఎం ఆదేశించారు. ఆలయానికి వచ్చిన భక్తుల దర్శన విధానాన్ని సిఎం అడిగి తెలుసుకున్నారు.అదే పద్దతిలో పునర్నిర్మాణాలను చేపట్టాలన్నారు.మొదటి మూల విరాట్టును దర్శించుకున్న తర్వాత అమ్మవారిని,ఆ తర్వాత వెంకటేశ్వర స్వామిని తర్వాత గుట్ట కింద బేతాళ స్వామి దర్శనం,రాములవారి పాదుకల దర్శనం సర్క్యూట్‌ను అనుసరించి నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.గుట్టమీదికి వచ్చే వివిఐపిల కోసం యాదగిరి గుట్ట మాదిరి రెసిడెన్సియల్ షూట్,వివిఐపి సూట్ల నిర్మాణానికి సంబంధించి స్థలాన్ని ఎంపిక చేసి,వాస్తుల నియమాలను అనుసరించి నిర్మాణాలు చేపట్టాలన్నారు.రెండు నెలల్లో కొండగట్టు అంజన్న ఆలయానికి నీటి సప్లై జరిగేలా మిషన్ భగీరథ ఫ్లడ్ ఫ్లో కెనాల్ నుంచి నీటిని తరలించే పనులను తక్షణమే పనులు చేపట్టాలని సిఎం స్మితా సభర్వాల్‌కు సూచించారు.ఈ నీటితోనే నిర్మాణ పనులు మొదలైతాయన్నారు.అంజనాద్రి పేరుతో వేద పాఠశాలను నిర్మించాలని అందుకు తగిన స్థలం ఎంపిక చేయాలని అధికారులను సూచించారు. రెండు గంటలకు పైగా సుదీర్ఘంగా సాగిన సమావేశంలో ఆలయ పునర్నిర్మాణం,అభివృద్ధి,మౌలిక వసతుల కల్పనకు సంబంధించి చర్యలు చేపట్టాల్సిందిగా అన్ని విభాగాల అధికారులను సిఎం ఆదేశాలు ఇచ్చారు.అ మహాకార్యం పూర్తయ్యే వరకు తాను అనేక పర్యటనలు చేపట్టాల్సి ఉంటుందని సిఎం స్పష్టం చేశారు. సమావేశంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బొయినిపెల్లి వినోద్‌కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత,ప్రభుత్వ విప్ బాను ప్రసాద్‌రావు,ఎమ్మెల్సీ రమణ,శాసన సభ్యులు సుంకె రవిశంకర్, డా.సంజయ్‌కుమార్, డా.రసమయి బాలకిషన్,బాల్క సుమన్,జీవన్‌రెడ్డి,సిఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్,ప్రత్యేక కార్యదర్శి భూపాల్‌రెడ్డి,దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్,జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా,అదనపు కలెక్టర్ మంద మకరంద్,బిఎస్ లత,ఆలయ ఈవో వేంకటేశం,అర్కిటెక్టర్ ఆనందసాయి,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, కాంగ్రెస్, కమ్యూనిస్టులు, ఎంఐఎం పార్టీలు ఒకే గూటి పక్షులు

మొదటి పేజీ తరువాయి...

బుధవారం రోజున కరీంనగర్లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ లోపాయికారి ఒప్పందాలతో కేసీఆర్, ఇతర పార్టీలు అనుసరిస్తున్న తీరు బంధాన్ని తెలంగాణ సమాజానికి నేడు అర్థం అవుతుందన్నారు. శాసనసభలో కేటీఆర్, ఎంఐఎం ఓవైసీలు కుస్తీలు, బయట దోస్తానాలు ఏంటో అందరికీ తెలిసిన విషయమే అన్నారు. రాష్ట్రంలోని కేసీఆర్ సర్కార్ అన్ని పార్టీలతో స్నేహపూర్వక సంబంధాన్ని కొనసాగిస్తూ, బీజేపీతో పోరాటం చేయాలని చూస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ రాజకీయ అవసరాల లక్ష్యంగా కేసీఆర్ రాజకీయ వ్యవహారాలు ఉంటున్నాయని తెలిపారు. అలాగే ముఖ్యంగా రాష్ట్రంలో బీజేపీని మరింత బలోపేతం చేయటానికి ప్రజల్లో విస్తృతంగా పార్టీని తీసుకువెళ్ళడానికి, కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలను బీజేపీ మోడీ ప్రభుత్వం పనితీరును, పథకాలను, విజయాలను ప్రజలకు వివరించటానికి తలపెట్టిన శక్తి కేంద్ర స్ట్రీట్ కార్నర్ సమావేశాలకు అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్రకార్యవర్గ సభ్యులు రాంగోపాల్‌రెడ్డి, కొరటాల శివరామకృష్ణయ్య, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు మేకల ప్రభాకర్ యాదవ్, ఎర్రబెల్లి సంపత్‌రావ్, మాడ వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి రంగు భాస్కరాచారి, మాడుగుల ప్రవీణ్, వరాల జ్యోతి, దుబాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంతంల్లో అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి...

బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి ఎన్ఆర్‌జిఎస్ కింద చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణాలు, జిపి భవన నిర్మాణాలు, తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలు, మన ఊరు మన బడి పనులపై సంబంధిత జిల్లా అధికారులతో, జిల్లాలోని ఎంపిడిఓలు, ఏఈలతో మండలాల వారీగా సీమక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 497 సిసి రోడ్డు పనులను 25 కోట్లతో పూర్తి చేసేందుకు పరిపాలన అనుమతులు మంజూరు చేయడం జరిగిందని, వాటికి సంబంధించిన ప్రతిపాదనలు మూడు రోజుల్లో తయారు చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో జరుగుతున్న సిసి రోడ్ల నిర్మాణ పనుల పురోగతి వివరాలను కలెక్టర్ మండలాల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం జిల్లాలో మంజూరు చేసిన 424 సిసి రోడ్ల నిర్మాణ పనుల్లో 135 పనులు ఇంకా జరగలేదని, వాటి ప్రస్తుత పరిస్థితి నివేదిక తయార ఉ చేయాలని, ప్రారంభం కాని పనులను రద్దు చేయాలని సూచించారు. జిల్లాలో 98 నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, వీటిలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీల లో వెంటనే భవన నిర్మాణ పనులు ప్రతిపాదనలు తయారు చేసి పనులను ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఓ శ్రీధర్, జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, ఎంపిడిఓలు, ఎఈవోలు తదితరులున్నారు.



## అంజన్న ఆలయ పునర్మిర్మాణాల పనులకు డైరెక్షన్ ఇచ్చిన కేసీఆర్

**మల్యాల, ప్రభాత వార్త:** కొండగట్టులో అభివృద్ధి విస్తరణ పనుల నిర్వహణపై సిఎం కేసీఆర్ ఉన్నతాధికారులతో కలిసి నిర్వహించిన సమీక్షలో పలు డైరెక్షన్స్ ఇచ్చారు. భారతదేశంలోనే పెద్ద ఆలయంగా కొండగట్టు అంజన్న ఆలయం పేరు వినపడేలా అత్యంత గొప్పగా అన్ని హంగులతో, భక్తులకు సకల సౌకర్యాలతో తీర్చిదిద్దాలని అధికారులను సిఎం కేసీఆర్ ఆదేశించారు. ఇందులో ప్రధానంగా సిఎం సూచించిన వాటిలో ముఖ్య అంశాలు.....

- దేవాలయాన్ని భక్తుల అవసరాలకు అనుగుణంగా విస్తరించడానికి సేకరించాల్సిన భూములు, సంబందిత అంశాలపై లోకేషన్ మ్యాపుతో పూర్తిగా పరిశీలించిన సిఎం కేసీఆర్
- ఈ సందర్భంగా కొండగట్టు అంజన్న స్థల పురాణం గురించి సిఎం కేసీఆర్‌రే స్వయంగా అధికారులకు వివరించారు.
- వైష్ణవ సాంప్రదాయాన్ని అనుసరించి ఆలయ పునర్నిర్మాణానికి, అభివృద్ధిని చేపట్టనున్నట్లు సృష్టం చేసిన సిఎం.
- నిధులకు ఎలాంటి కొరత లేదని, 1000 కోట్ల రూపాయలైన కేటాయించేందుకు సిద్ధమని చెప్పిన సిఎం
- యాదగిరి గుట్ట ఆలయ నిర్మాణం సమయంలో చేపట్టిన సూక్ష్మ పరిశీలన, విస్తృత స్థాయి సమావేశాల మాదిరి అంజన్న ఆలయ పునర్మిర్మాణం, అభివృద్ధి పనులను కూడా చేపడతామని సృష్టం చేసిన కేసీఆర్.
- ఆగమ శాస్త్ర నియమాలను అనుసరించి గర్భాలయం మినహా ఆలయాన్ని విస్తరించాలని సిఎం ఆదేశించారు.
- వాస్తు నియమాల ప్రకారం ఏ నిర్మాణాన్ని ఎక్కడ చేపట్టాలో నిర్ణయించుకోవాలన్నారు.
- ఏటా లక్షలాది మంది దీక్షాపరులు దీక్ష చేపడతారని, వారికి అన్ని సౌకర్యాలతో కూడిన వసతులను ఏర్పాటు చేయాలి.
- మంగళవారం, శని, ఆదివారాల్లో రద్ధీ సమయాలతో పాటు, హనుమాన్ జయంతి, ఇతర పండుగల సందర్భాల్లో భక్తుల తాకిడిని తట్టుకునేలా నిర్మాణం చేపట్టాలి
- ప్రస్తుతం వస్తున్న భక్తులతో పాటు, ఆలయ అభివృద్ధి తర్వాత పెరగనున్న రద్ధీకి అనుగుణంగా సౌకర్యాలు అందించేలా నిర్మాణ పనులు చేపట్టాలి.
- క్యూలైన్ల నిర్మాణం, ఎంత మంది భక్తులు వచ్చినా ఇబ్బందులు కలగకుండా, రవాణా సౌకర్యాలు, విశాలమైన ప్రధాన ద్వారం ఏర్పాటు
- హనుమాన్ జయంతికి సగం భారతదేశం కొండగట్టు అంజన్న వైపు మరలేలా నిర్మాణం ఉండాలి
- కాళేశ్వరం నీటిని పైపుల ద్వారా కొండగట్టుకు తరలించి భక్తుల సౌకర్యాలకు సరిపోయేలా నీటి వసతిని కల్పించాలని ఆదేశాలు.
- విద్యుత్ సబ్‌స్టేషన్, దవాఖానా, బస్టాండ్, పార్కింగ్ స్థలం, రోడ్ల నిర్మాణం, పుష్కరిణి, వాటర్ ట్యాంకులు, నీటి వసతి, కాలేజీల నిర్మాణం, దీక్షాపరుల మంటపం, పోలీస్ స్టేషన్, కళ్యాణ కట్ట తదితర మౌళిక వసతుల భవిష్యత్ కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్మించాలని సృష్టం చేసిన సిఎం
- ఈ నిర్మాణానికి సంబంధించి శిల్పులను సమకూర్చాలని ఆనంద్ సాయికి సూచించారు.
- ఆలయ నిర్మాణం పూర్తి కావడానికి కనీసం మూడు సంవత్సరాల కాలం పడుతుందని, అప్పటి దాకా ఆగమ శాస్త్ర నియామాలను అనుసరించి బాలాలయాన్ని నిర్మించాలని అధికారులకు తెలిపిన సిఎం
- గుట్టలపై నుంచి సహజంగా ప్రవహించే నీటి ప్రవాహం సంతులోని లొద్దిలో నీటి లభ్యత గురించి, దాని అభివృద్ధి గురించి సిఎం చర్చించారు.
- గుట్ట చుట్టు ఉన్న చెరువుల గురించి ఇరిగేషన్ అధికారులతో ఆరా తీసిన సిఎం
- గుట్ట మీద కాటేజీల నిర్మాణానికి దాతలను ఆహ్వానించాలి, ఇప్పటికే శ్వేత గ్రానైట్స్ వారు నిర్మించి కాటేజ్ విస్తరణలో పోతున్నందున దాన్ని తిరిగి నిర్మిస్తామని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. దానికి తగిన స్థలాన్ని కేటాయించాలని కోరారు. అందుకు సిఎం గంగుల కమలాకర్ ను అభినందించారు.
- కళ్యాణ కట్ట దగ్గర పుష్కరిణీలు ఏర్పాటు చేయాలన్నారు. కళ్యాణ కట్ట పుష్కరిణి పక్కపక్కన ఉండడంతో పాటు స్త్రీలు, పురుషులకు ప్రత్యేక పుష్కరిణులు ఏర్పాటు చేయాలని అన్నారు.
- కొండగట్టు అంజన్న అభయారణ్యం ప్రాంతం మైసూరు - ఊటి రహదారిలోని నీలగిరి కొండలోని బందీపూర్ అభయారణ్యం మాదిరి మార్చాలని అటవీశాఖ అధికారి భూపాల్ రెడ్డికి సిఎం సూచన
- స్థల పురాణం పుస్తకాలను ముద్రించాలని, రాష్ట్రంలోని అన్ని ఆలయాల స్థల పురాణ పుస్తకాలు ఉండేలా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులకు ఆదేశం
- ఆధ్యాత్మిక పర్యాటకుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేయాలని టూరిజం శాఖ ఎండి మనోహర్ రావును సిఎం ఆదేశించారు
- మొదటి మూలవిరాట్టును దర్శించుకున్న తర్వాత అమ్మవారిని, ఆ తర్వాత వెంకటేశ్వర స్వామిని, తర్వాత గుట్ట కింద బేతాళ స్వామి దర్శనం, రాముల వారి పాదుకల దర్శనం సర్క్యూట్ అనుసరించి నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.
- గుట్ట మీదకి వచ్చే వివిఐపి ల కోసం యాదగిరిగుట్ట మాదిరి ప్రెసిడెన్షియల్ సూట్, వివిఐపి సూట్ల నిర్మాణానికి సంబంధించి స్థలాన్ని ఎంపిక చేసి, వాస్తు నియామాలను అనుసరించి నిర్మాణాలు చేపట్టాలన్నారు.
- రెండు నెలల్లో కొండగట్టు అంజన్న ఆలయానికి నీటి సప్లై జరిగేలా మిషన్ భగీరథ ఫ్లడ్ ఫ్లో కెనాల్ నుంచి నీటిని తరలించే పనులను తక్షణమే పనులు చేపట్టాలి.
- అంజనాద్రి పేరుతో వేద పాఠశాలలను నిర్మించాలని, అందుకు తగిన స్థలం ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. రెండు గంటలకు పైగా సుదీర్ఘంగా సాగిన సమావేశంలో ఆలయ పునర్మిర్మాణం, అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు సంబంధించి చర్యలు చేపట్టాల్సిందిగా అన్ని విభాగాల అధికారులకు సిఎం ఆదేశాలు ఇచ్చారు. ఈ మహా కార్యం పూర్తయ్యే వరకు తాను పర్యటనలు చేపట్టాల్సి ఉంటుందని సిఎం సృష్టం చేశారు.

# నేను చేసిన తప్పేంటి...

## - ఆడవాళ్లు రాజకీయాలు చేయకూడదా ?

పాలకుర్తి, ప్రభాతవార్త.

తాను ఏం తప్పు చేశానని తనపై అవిశ్వాస తీర్మాణానికి సర్పంచ్ రాజు నాయక్ తెర లేపడం ఎంత వరకు సమంజసమని బామ్లానాయక్ తండా ఉప సర్పంచ్ బదావత్ జ్యోతి శంకర్ బుధవారం బసంతనగర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఒకవైపు మహిళలకు 33శాతం రిజర్వేషన్ అంటూ పెద్ద ఎత్తున ప్రభుత్వం మహిళలను ప్రోత్సహిస్తుండగా సొంత తనను పదవీ నుంచి తప్పించడానికి ఈ తతంగమంతా ఏమిటని ఆమె అన్నారు. కొత్తగా ఏర్పడిన తండాలో గత మూడున్నర సంవత్సరాల నుంచి తాను సర్పంచ్ రాజు నాయక్‌కు అన్ని విషయాలలో సహకరిస్తున్నానని,



ఎక్కడా కూడా ఆయన పట్ల విబేధించలేదని, ఆయన పెట్టుమన్న ప్రతీ చోట సంతకాలు పెట్టానని ఆమె వివరించారు. మానసికంగా తమను సర్పంచ్ రాజు నాయక్ గత కొన్ని రోజుల నుంచి ఉప సర్పంచ్ పదవీ నుంచి తొలగిస్తున్నానని ఇబ్బంది పెడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పత్రికా ముఖంగా కానీ, గ్రామ సభ ద్వారా కానీ తాను చేసిన తప్పేంటో వివరించాలని జ్యోతి శంకర్ సర్పంచ్ రాజునాయక్‌ను డిమాండ్ చేశారు. తమచేత ట్రాక్టర్ కొనిపించి తమను ఆర్థికంగా ఇబ్బందుల పాలు చేశాడని ఆమె అన్నారు. అందినంత చోట రాజు నాయక్ దోచుకుంటున్నాడని, అయినా గానీ తాము ఎక్కడా కూడా అభ్యంతరం వ్యక్తం చేయలేదని జ్యోతి చెప్పుకువచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన జ్యోతి భర్త శంకర్ రాజు నాయక్ తమను అన్ని విధాలుగా ఇబ్బంది పెడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రజ్వి కాలనీలో భూములను అమ్ముకున్నాడని ఆయన ఆరోపించారు. రాజు నాయక్ చేసిన అవినీతిని తాము ప్రజవాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు శంకర్ వివరించారు. ఈ సమావేశంలో బదావత్ అంజి కుమార్, మూడు శివకుమార్, బదావత్ చిన్ని, బదావత్ బుజ్జి, ఇస్లావత్ రాజేష్, బదావత్ సమ్మయ్య, బదావత్ మధు, బదావత్ రాజు, బదావత్ మోతీలాల్ తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు



## జర్నలిస్టు కుమార్తె వివాహానికి హాజరైన ప్రముఖులు

హుజూరాబాద్, ప్రభాతవార్త :



మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన జర్నలిస్టు వేల్పుల సునిల్‌కుమార్ కుమార్తె వివాహానికి పలువురు ప్రముఖులు హాజరై నూతన వధూవరులను అశీర్వదించారు. బుధవారం శాలపల్లి గ్రామంలోని దినేష్ కన్వేషన్ హాలులో జర్నలిస్టు వేల్పుల సునిల్ కుమార్తె వివాహం జరిగింది. నవ్య- స్వాగత్‌కుమార్‌ల వివాహ వేడుకకు ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ ఎంపి వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్సీ సంతోష్‌కుమార్, టియుడబ్ల్యూజె జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, ఎంపిపి ఇరుమల్ల రాణి - సురేందర్‌రెడ్డి, చెల్పూర్ గ్రామ సర్పంచ్ నేరేళ్ళ మహేందర్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, వర్ధినేని రవీందర్‌రావు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, జర్నలిస్టులు హాజరయ్యారు.

## కేసీఆర్‌కు పెన్సిల్ ఆర్ట్‌ను బహుకరించిన సర్పంచ్ తిరుపతి రెడ్డి

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం ముత్యంపేట గ్రామపంచాయతీ పరిధిలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంకు 100 కోట్లు నిధులు కేటాయించి ఆలయ సందర్శనకు వచ్చిన సిఎం కేసీఆర్‌కి ఇంకెంపేట గ్రామ సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కేసీఆర్ యువ నాయకుడుగా ఉన్న పెన్సిల్‌తో గీసిన చిత్రపటంకు సిఎం కి అందజేశారు.

## ఇసుక డంప్‌లను సీజ్ చేయాలని రెండో రోజు గ్రామస్థుల దీక్ష

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం చల్లూరు, ఇప్పలపల్లి గ్రామాల సరిహద్దున గల మానేరు వాగు నుండి ఇసుక క్వారీ కాంట్రాక్టర్ పనులను గత కొద్ది రోజుల క్రితం ఆయా గ్రామాల అడ్డుకున్న తిరిగి పనులను ప్రారంభించి ఇసుకను డంప్ చేస్తుండడంతో ఆ డంప్‌లను తహశీల్దార్ తిరిగి వెంటనే సీజ్ చేయాలని రెండో రోజు బుధవారం రైతు పరిరక్షణ సమితి అధ్యక్షులు ముదిగంటి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్థులు దీక్ష చేపట్టారు.

## విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త





మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామానికి చెందిన పతంగి ఈశ్వరి (51)అనే మహిళ విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్థులు వివరాల ప్రకారం ఈశ్వరి అనే మహిళ పొలం పనుల నిమిత్తం వెళ్లగా 11కేవీ విద్యుత్ తీగ తెగిపడి ఉంది. గమనించని మహిళ ఆ వైపు వెళ్లడంతో విద్యుత్ షాక్‌కు గురై సగం వరకు దగ్ధమై మృతి చెందింది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే మహిళ మృతి చెందిందని గ్రామస్థులు ఆరోపించారు. మృతుని భర్త రాజమల్లయ్య ఫిర్యాదు మేరకుకేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసున్నట్లు పోలీసు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులున్నారు.

## కత్తెరశాల మల్లన్న జాతరలో మొక్కులు సమర్పించుకున్న ఎమ్మెల్యే దాసరి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం కనగర్తి గ్రామంలో కత్తెరశాల మల్లన్న పట్నాల జాతరలో ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు స్వాగతం పలికి వారిని శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దామోదర్ రెడ్డి, ఎంపిటిసి ఆరెల్లి సరోజన, మొండయ్య, రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ పిట్టల రవి కుమార్, యూత్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు రావుల స్వామి గౌడ్, మణికంఠ, తాళ్ళపల్లి సదయ్య, తాళ్ళపల్లి దుర్గయ్య, మల్లెత్తుల ఐలయ్య, పొలం మల్లయ్య, వేల్పుల కుమార్, బండ రాజయ్య, మంద ఐలయ్య, వేల్పుల సదయ్య, కత్తెర్ల హరీష్, బండారి రాజు, రామయ్య, బండ శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అల్పాహారం

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుచున్న విద్యార్థులకు అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం అందజేస్తున్నట్లు ఫౌండేషన్ అధ్యక్షులు, జడ్పీటీసీ గీకురు రవీందర్ తెలిపారు. వీరు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షల నిమిత్తం ముందస్తు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న దృష్ట్యా ఉదయం సమయంలో అల్పాహారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంద జేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం రోజున విద్యార్థులకు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఫౌండేషన్ నిర్వాహకులు శ్రీనివాస్, సర్వర్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్యాంసుందర్‌రెడ్డి, కృష్ణమాచారి, ఎస్ఎంసీ చైర్మన్ రాజయ్య, ఫ్యాక్స్ డైరెక్టర్ చిటుమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ కొండగట్టు పర్యటన కాన్వాయ్‌లో జడ్పిటిసి సంధ్యారాణి

గోదావరిఖని, ప్రభాతవార్త.



ముఖ్యమంత్రి కెసిఆర్ కొండగట్టు పర్యటనలో భాగంగా కాన్వాయ్‌లో పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి పాల్గొన్నారు. బుధవారం కొండగట్టు దర్శనం, అభివృద్ధి పర్యటనకు సిఎం కెసిఆర్ రాగా కాన్వాయ్‌లో జడ్పిటిసి కందుల సంధ్యారాణి పాల్గొనడం చర్చనీయాంశంగా మారింది.

## అధికారుల సంఘం వల్లనే IIవ వేజ్‌బోర్డు ఒప్పందం ఆలస్యం

### - సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య

గోదావరిఖని, ప్రభాతవార్త.



బొగ్గు గని కార్మికులకు 11వ వేజ్‌బోర్డు ఒప్పందం అధికారుల సంఘం డిపిఇ గైడ్ లైన్స్‌ను అమలు చేయాలని కోల్ ఇండియా యాజమాన్యంకు ఇచ్చిన లేఖ వల్లనే ఆలస్యం జరుగుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స యూనియన్ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. బుధవారం సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2, 11వ గనులలో అమరజీవి దేవూరి శేషగిరి రావు 75వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. అధికారుల సంఘం వెంటనే కోల్ ఇండియాకు ఇచ్చిన లేఖను వాపస్ తీసుకోవాలని, వేజ్‌బోర్డు ఒప్పందంకు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెల్లి పోశం, మడ్డి ఎల్లాగౌడ్, రంగు శ్రీనివాస్, మాదన మహేష్, ఎస్.వెంకట్ రెడ్డి, మిట్ట శంకర్, ఎం.సంపత్, పర్లపల్లి రామస్వామి, పెద్దెల్లి శంకర్, యాదయ్య, జోసెఫ్, ఆకునూరి శంకర్, గొడిశెల నరేష్, ఉప్పులేటి తిరుపతి, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులున్నారు.

# మైనింగ్ సిబ్బందిపై చర్యలు ఉపసంహరించుకొని విధుల్లోకి తీసుకోవాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



భూపాలపల్లి కెటికె త్రిలో జరిగిన ప్రమాదంలో బాధ్యులను సస్పెండ్ చేసిన మైనింగ్ సిబ్బందిపై చర్యలు ఉప సంహరించుకొని విధుల్లోకి తీసుకోవాలని మైనింగ్ స్టాఫ్ అసోసియేషన్ కన్వీనర్ మాదాసు రామ్మూర్తి డిమాండ్ చేశారు. బుధవారం యైటింక్లయిన్‌కాలనీలోని ప్రెస్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగ వృత్తిలో ఏ ఒక్క ఉద్యోగి ప్రమాదాలు జరగాలని కోరుకోరని, అనుకోని పరిస్థితుల్లో జరిగే ప్రమాదాలపై ముగ్గురు సిబ్బందిపై చర్యలు చేపట్టడం సరైంది కాదని అన్నారు. 130 సంవత్సరాల సింగరేణి చరిత్రలో యాజమాన్యం అనుసరిస్తున్న విధానాలపై ఆవేదన కలుగుతుందని అన్నారు. కార్మికులకు యాజమాన్యానికి మధ్య వారధిగా ఉండి సమస్త అభివృద్ధికి పాటు పడుతున్న మైనింగ్ సిబ్బందిపై కఠినంగా వ్యవహరించడం సరైంది కాదని అన్నారు. మరొకరికి 8 ఇంక్రిమెంట్లు కోత విధించడంతోపాటు మరొక ఉద్యోగిని డీప్రమోట్ చేయడం జరిగిందని, యాజమాన్యం పునరాలోచించి సంస్థ అభివృద్ధికి పాటు పడు తున్న మైనింగ్ సిబ్బందిపై చర్యలను ఉపసంహ రించు కోవా లని అన్నారు. పై అధి కారులను కాపాడుకోవడానికి మైనింగ్ సిబ్బం దిని బాధ్యులను చేయడం అన్యా యమని, ముగ్గురు ఉద్యోగులపై విధించిన సస్పెండ్, ఇంక్రిమెంట్ కట్, డీ ప్రమోట్‌ను వెంటనే ఉపసంహ రించుకోవాలని, లేకపోతే అన్ని ఏరియాలలో ఆందోళనలు చేపట్టడం జరుగు తుందని హెచ్చరించారు. నాగెల్లి సాంబయ్య, దొంగరి శ్రీనివాస్, కల్లె అనిల్, మాటేటి గణేష్, రాజన్న, గొడుగు రాజయ్య, రామ్మూర్తి, కరిగూరి శ్రీనివాస్, వెంకటేష్ తదితరులున్నారు.

## మైనింగ్ ఉద్యోగిపై డిస్మిస్ చర్యలు ఉపసంహరించుకోవాలి

రామగిరి,ఫిబ్రవరి15,ప్రభాతవార్త



మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3,ఏపిఏలోని ఏరియాల్లోని మైనింగ్ ఉద్యోగులు బుధవారం నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపి కేటికే ఓసిపి3లో జరిగిన ప్రమాదం ఘటనలో మైనింగ్ సూపర్‌వైజర్ (సర్ధార్‌ని) ఎస్.ప్రకాశ్‌ను బాధ్యన్ని చేస్తూ ఉద్యోగిపై డిస్మిస్ చర్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఈప్రమాదంకు ఎస్. ప్రకాశ్ మైనింగ్ సూపర్‌వైజర్ (సర్ధార్‌ని)ను బాధ్యన్ని చేస్తూ ఉద్యోగిపై డిస్మిస్ చర్యలను తీసుకోవడంను వ్యతిరేకించారు. వేంటనే మైనింగ్ సూపర్‌వైజర్ (సర్ధార్‌ని)కు జారీ చేసిన చర్యల ఉత్వర్వులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్జీ3,ఏపిఏలోని ఏరియా ల్లోని ఆయా గనుల ఓపిసి1,2.ఏఎల్‌పి మేనేజర్లకు మైనింగ్ సూపర్ వైజర్లు (సర్ధార్లు)చర్యలను విరమించుకోవాలని విన్నంవించారు. ఆయా ఏరియాల్లో విన్నవించిన వారిలో నాగేల్లి సాంబ య్య, బత్తుల రమేష్, వెంకటస్వామి, చిప్ప శ్రీనివాస్, వెంకట రమణరెడ్డి, సాధిక్, కొమరారెడ్డి, లక్ష్మారెడ్డి, కెవి.శ్రీనివాస్, భూపాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, తిరుపతి, సుధాకర్, రామకృష్ణ,తదితరులున్నారు.

## బీజేపీ నాయకుల ముందుస్తు అరెస్ట్

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ కొండగట్టు పర్యటన సందర్భంగా బీజేపీ, ఏబీవీపీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈసంద ర్భంగా బీజేపీ నాయకులు, కౌన్సిలర్ మాడవేని నరేష్, నాయకులు శీలం వేణుగోపాల్, మొలుమూరి రాజమురళిలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా నాయకులను అరెస్ట్ చేయడ ం సరికాదన్నారు. అరెస్టైన వారిలో ఏబీవీపీ నాయకులు మాడవేని సునీల్, మామిడిపల్లి పవన్, సంజీవ్, మహాదేవ్, బీజేపీ నాయకులున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జడ్పీ చైర్మన్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



శంషా బాద్‌లోని టిఎస్ఐడిసి మాజీ చైర్మన్ ఈద శంకర్ రెడ్డి కూతురు రెసెప్షన్ వేడుకల్లో బుధవారం పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు. మూడు ముళ్ళు, ఏడు అడుగుల బంధంతో ఒక్కటై మీ వివాహ బంధం నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని ఈ సందర్భంగా వారిని జడ్పీ చైర్మన్ ఆశీర్వదించారు.

## కంటివెలుగు శిబిరంను పరిశీలించిన కుమార్ దీపక్

రామగిరి,ఫిబ్రవరి15,ప్రభాతవార్త



మండలంలోపి ఆదివారంపేట్, పేద్దంపేట్ గ్రామాల్లోని పంచాయితీ కార్యలయాల్లో నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు శిబిరాలను బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్ పరిశీలించారు. ఈ సందర్భంగా కంటివెలుగు శిబిరంలో వైద్యులు ప్రజలకు నిర్వహిస్తున్న పరీక్షలను పరిశీలించారు. అనంతరం కంటిపరీక్షలకు వచ్చిన ప్రజలతో మాట్లాడిన ఆయన శిబిరం వైద్యసేవల నిర్వహణపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం కంటివెలుగు కార్యక్రమంను ప్రత్మిష్టాత్మకంగా నిర్వహించా లన్నారు. అదే విధంగా అవసరం ఉన్న వారికి కంటి అద్దాలు అందివ్వాలని శిబిరం నిర్వహుకులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఆయన వేంట ఎంపిపి ఆరేల్లి దేవక్క, సర్పంచులు మైదం కుమార్, నాగరాజ్, ఎంపిడిఓ ఇనుముల రమేష్, ఎంపిఓ కాటం భాస్కర్, బేగంపేట్ వైద్యధికారి ఇల్లుటం ప్రదీప్, కంటివెలుగు కంట వెలుగు శిబిరంలోని వైద్య బృందం సిబ్బంది, తదితరులున్నారు.

## 15వ వార్డులో కంటి వెలుగు ప్రారంభం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని 15వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ ఆడెపు కమలమధు ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమం బుధవారం ప్రారం భించారు. ఈస ందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహి స్తున్న కంటి వెలుగులో వైద్య పరీక్షలు నిర్వహించు కోవాలన్నారు. ఈ మేరకు కౌన్సిలర్ కమలకువైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు సమీనా, ఖుదూసియా తబస్సుమ్, సూపర్‌వైజర్ ధనుంజయ్, ఎంఎల్ఎల్‌పీలు బుజ్జమ్మ, నాగిరెడ్డి నిఖిత, డీఈఓ బత్తుల స్రవంతి, ఆశావర్కర్స్, అంగన్‌వాడీలు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## కేంద్ర మంత్రిని కలిసిన బిఎంఎస్ నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రల్హాద్ జోషిని బిఎంఎస్ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి, ఎబికెఎంఎస్ ప్రధాన కార్యదర్శి సుధీర్ గురుడే బుధవారం కలిసినట్లు సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య తెలిపారు. ఎంజిబి మినహా మిగతా అలవెన్సులు, సామాజిక సురక్ష తదితర పెండింగ్ డిమాండ్లపై తొందరగా ఒప్పందం కుదర్చడంలో చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కేంద్ర మంత్రిని కోరినట్లు ఆయన తెలిపారు. కోల్ ఇండియా, సింగరేణి కంపెనీ యాజమాన్యాలకు తగిన నిర్దేశాలు ఇస్తానని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చినట్లు వారు తెలిపారని యాదగిరి సత్తయ్య పేర్కొన్నారు.




## పెండింగ్ ఒప్పందాలు పూర్తిచేయాలని కొత్తకాపు విన్నపం

రామగిరి,ఫిబ్రవరి15,ప్రభాతవార్త



సింగరేణిలోని కార్మికులకు ఇటీవలే జరిగిన (ఎంజిబి) మినమం గ్యారెంట్ బెనిఫిట్‌లోని తదితర ఒప్పదాలను పూర్తి చేయాలని కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి ప్రల్హాద్ జోషిని బీఎంఎస్ కేంద్ర ఇంచార్జీ కొత్తకాపు లక్ష్మారెడ్డి బుధవారం కోరారు. వివరాల్లోకి వేళ్ళితే ఇటీవలే సింగరేణి కార్మికులకు 11వేజ్ బోర్డు సమావేశంలో జరిగిన (ఎంజిబి)మినమం గ్యారెంట్ బెనిఫిట్‌లోని తదితర ఒప్పదాలు ఇంకా పెండిగ్‌లో ఉన్నాయని, వాటిని తొందరగా ఒప్పందంలో పూర్తి చేయాలని ఢీల్లీలో కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి ప్రల్హాద్ జోషిని కలిసిన ఏబీకేఎంఎస్ ప్రధాన కార్యదర్శి కొత్తకాపు లక్ష్మారెడ్డి, ఏబీకేఎంఎస్ ప్రధాన కార్యదర్శి సుధీర్ కోరారని సింగరేణి కల్‌మైన్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య తెలిపారు. ఈక్రమంలో తగు చర్యలు తీసుకుంటామని కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి ప్రల్హాద్ జోషి హామీని ఇచ్చారని యాదగిరి సత్తయ్య తెలిపారు. కార్మికులకు 11వేజ్ బోర్డు సమావేశంలో జరిగిన (ఎంజిబి)మినమం గ్యారెంట్ బెనిఫిట్ త్వరగా అందివ్వడంకు బిఎంఎస్ ముందుటుందని పేర్కొన్నారు.

## అత్యవసర సమయంలో యువకుని రక్తదానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని శివసాయి ఆస్పత్రి లో గడ్డం గంగవ్వ అనే వృద్ధు రాలు శస్త్ర చికిత్స నిమిత్తం చేరింది. ఆమెను పరీక్షించిన వైద్యులు ఓ-పాజిటివ్ రక్తం 2 యూనిట్లు అవసరమని తెలుపగా ఆ వార్డు కౌన్సిలర్ గందం గంగాధర్‌లు సమాచారం అందించారు. దీంతో పట్టణానికి చెందిన సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు ఆధ్వర్యంలో సోహేల్ అనే యువకుడు రక్తదానం చేసి ఆదుకున్నాడు. రక్తదానం చేసిన యువకున్ని ఆస్పత్రి సిబ్బంది, రోగి బంధువులు, సేవాదళ్ అధ్యక్షుడు అభినందించారు.

## మోడల్ స్కూల్ ఎస్సెస్సీ విద్యార్ధులకు అల్పహారం అందజేత

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్‌లో పదవ తరగతి చదువుచున్న విద్యార్థులకు ప్రభుత్వం పౌష్టిక ఆహారం అందించాలని తీసుకున్న నిర్ణయం హర్షనీయమని ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం రోజున మోడల్ స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు అల్పాహార కార్యక్రమాన్ని ఎంపిపి ప్రారంభించారు. ఎస్సెస్సీ విద్యార్థులకు వార్షిక పరీక్షల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించే నిమిత్తం ప్రభుత్వం అల్పాహారం అందజేయడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముప్పిడి వెంకటనర్సిహారెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ పూదరి అరుణ్, ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు గొప్ప కార్యక్రమం

**అందరూ సద్వినియోగం చేసుకోవాలి**
**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

*జగిత్యాల బ్యూరో,(ప్రభాతవార్త) :*



ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల నియోజకవర్గ,పరిసర పరిధిలోని 25 మంది నిరుపేదలకు ఆపి రోటరీ క్లబ్,జగిత్యాల పావని కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 25 మంది నిరుపేదలకు ఉచిత నేత్ర చికిత్సలు చేయడం చాలా ఆనందంగా ఉన్నదని,ప్రపంచం మొత్తం ఉన్న అంధులలో భారతదేశంలో సగం మంది ఉన్నారని,రాష్ట్రంలో సైతం కంటి సమస్యలతో ఇబ్బందిపడే వారు అధికమని దీనిని గుర్తించి ముఖ్యమంత్రి కెసిఆర్,మొదటి దశలో కంటి వెలుగు లాంటి గొప్ప కార్యక్రమం చేపట్టి రాష్ట్రంలో మూడున్నర కోట్ల వరకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ల అద్దాలు అందజేశారని అన్నారు.రెండవ దశ కంటి వెలుగు కార్యక్రమంలో జగిత్యాల జిల్లాలో ఇప్పటి వరకు లక్ష మందికి కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు సైతం పంపిణీ చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి పేదల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని,25 మందికి ఉచిత శస్త్ర చికిత్సలు చేయడం జరిగిందని, అందరికి కంటి చూపు వచ్చిందని,కళ్లు చాలా సున్నితమని జాగ్రత్తగా కంటిని కాపాడుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా ఉచితంగా నేత్ర శస్త్ర చికిత్స చేసిన ఎమ్మెల్యే సంజయ్‌కు పేషంట్స్ వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్, డా.విజయ్,యూత్ అధ్యక్షులు శేఖర్,ఆసుపత్రి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

## కొండగట్టుకు నిధుల కేటాయింపుపై హర్షం

**చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు ప్రశంసల జల్లు**

*కొడిమ్యాల,(ప్రభాతవార్త) :*



కోరుకున్న కోరికలు నెరవేర్చే కొండగట్టు హనుమాన్ దేవాలయ అభివృద్ధికి చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌పై ప్రశంసల జల్లు కురుస్తుంది.కొండగట్టుకు కొన్ని సంవత్సరాల నుండి తెలంగాణలో అతిపెద్ద క్షేత్రంగా విరసిల్లుతుంది.ప్రతి ఏటా చిన్న హనుమాన్ జయంతి,పెద్ద హనుమాన్ జయంతి అత్యంత వైభవంగా జరుగుతాయి.పెద్ద ఎత్తున భక్తులు హాజరవుతారు.దీనితో హనుమాన్ భక్తులకు సౌకర్యాలు సరిగా లేకపోవడంతో ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టి సారించడంతో భక్తులు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బోయిన్పల్లి వినోద్ కుమార్ దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి,పౌరసరఫరా శాఖ మంత్రి గంగుల కమలాకర్,బిసి సంక్షేమ శాఖ అధికారి కొప్పుల ఈశ్వర్,జగిత్యాల జెడ్పి ఛైర్‌పర్సన్ దావ వసంతసురేష్,జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,స్థానిక నాయకులు మేనేని ఎంపిపి స్వర్ణలత,మేనేని రాజనరసింగరావు,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కృష్ణరావు,జెడ్పిటిసి ప్రశాంతికి అభినందనలు తెలుపుతున్నారు.కొండగట్టు ఆంజనేయ క్షేత్రం దశ మారుతుంది.

## మొదలైన శివరాత్రి ఉత్సవాలు

**శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి టెండర్లు పూర్తి**

*బీర్‌పూర్,(ప్రభాతవార్త) :*



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలో వెలిసిన శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి శివరాత్రి ఉత్సవాలలో శివపార్వతుల కళ్యాణం స్వామివారి పల్లకి సేవ రథోత్సవం అత్యంత వైభవంగా జరగనున్నాయి.ఈ భాగంగా (జాతరలో) టెంకాయలు ఇతర వస్తువులు అమ్ముకునే వీలుగా టెండర్ల ప్రక్రియ కొనసాగింది.ఇందులో భాగంగా టెంకాయలు 62 వేలు,లడ్డు పులిహోర 10 వేలు,గండ దీపం నూనె 2 వేలు,కొబ్బరి చిప్పలు సేకరించుకునేందుకు 4 వేలకు పాట పాడగా మొత్తం రూ.78 వేల రూపాయలతో టెండర్ల ప్రక్రియ ముగిసింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుడిసె శ్రీమతిజితేందర్,ఉప సర్పంచ్ రమేష్,ఎంపిటిసి ఆడెపు మల్లేశ్వరితిరుపతి,ఆలయ చైర్మన్ కొల్లూరి ప్రభాకర్,కో ఆప్షన్ మెంబర్ ఎండి బీభ,వార్డు మెంబర్లు వద్దూరి తిరుపతి,ఆడెపు మల్లేష్,ఆడెపు రవి,మేడ సుధాకర్,చెక్కపల్లి సత్యం,చుక్క రమేష్,గాజుల సత్యం,గొల్లపల్లి రవీందర్,చిక్కుల రమేష్,ఆడెపు మనోహర్,గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యోగులను ఇబ్బంది పెట్టడం సరికాదు

**- హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్**

*యైటింక్లయిన్‌కాలనీ, (ప్రభాతవార్త).*



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో డిప్యూటేషన్ పేరుతో ఉద్యోగులను ఇబ్బంది పెట్టడం యాజమాన్యానికి సరికాదని హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ అన్నారు. బుధవారం యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిడికె 7ఎల్ఇపి గనిని మూసివేయడంతో అందులో విధులు నిర్వహిస్తున్న బదిలీ వర్కర్లను యాజమాన్యం ఓసిపి 3కి మూడు నెలలు డిప్యూటేషన్‌పై పంపిందని, డిప్యూటేషన్ కాలపరిమితి మరో రెండు నెలలు ఉండగానే డిప్యూటేషన్ రద్దు చేసి, 7ఎల్ఇపి మూసివేయడంతో వకీలుపల్లికి బదిలీ చేయడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కేవలం గుర్తింపు సంఘం నేత లబ్ది కోసమే డిప్యూటేషన్ పేరుతో కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా డిప్యూటేషన్ కార్మికులను డ్యూటీలోకి తీసుకోవాలని, లేకపోతే జిఎం కార్యాలయం ముందు నిరసనలు చేపడుతామని అన్నారు. సమావేశంలో దావు రమేష్, నగేష్, రమేష్, రాజ్‌కుమార్, సంతోష్, రాజు తదితరులున్నారు.

## లాంఛనంగా రిసార్టును ప్రారంభించిన సిఎం కెసిఆర్

*కొడిమ్యాల,(ప్రభాతవార్త) :*



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని స్థానిక రిసార్ట్ బృందావనంను సిఎం కెసిఆర్ లాంఛనంగా ప్రారంభించారు.రిసార్ట్ నేత కొండల్‌రావును అభినందించారు.ఆయన వెంట మంత్రులు కొప్పుల ఈశ్వర్,గంగుల కమలాకర్, ఇంద్రకరణ్‌రెడ్డి, బి.వినోద్‌కుమార్, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్,సంజయ్ కుమార్,ఎమ్మెల్సీ రమణ సమక్షంలో ప్రారంభించారు.

## ఓదార్చే మాటల కన్నా సహాయం చేసే చేతులే మిన్న

*గొల్లపల్లి,(ప్రభాతవార్త) :*





జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన చిలుకమర్రి శ్రీహరి అనారోగ్యం బారిన పడి కాలికి బ్లడ్ సర్కులేషన్ లేకపోవడం వల్ల తీవ్రమైన అనారోగ్యానికి గురి కావడం వల్ల అతని కాలు తొలగించడం జరిగింది.అతనికి ఆర్థికంగా ఇబ్బందులతో చికిత్స చేసుకోలేని పరిస్థితిలో ఉన్న వారి యొక్క ఆర్థిక పరిస్థితులను సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న పార్వతి పరమేశ్వర సేవా సమితి సభ్యులు రూ.7116/- వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.వీరి ఆర్థిక పరిస్థితిని సోషల్ మీడియాలో షేర్ చేసిన అదే గ్రామానికి చెందిన చెవుల రవీందర్‌కు,పార్వతి పరమేశ్వర సేవా సభ్యులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

## సిఎం పర్యటనకు ముందస్తు అరెస్టులు-అక్రమ నిర్బంధాలు

**బుగ్గారంలో తెలంగాణ జన సమితి**
**జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి**
**మరో ఇద్దరు కాంగ్రెస్ నేతల అరెస్ట్,**
**పోలీస్ స్టేషన్‌లో నిర్బంధం**

*బుగ్గారం,(ప్రభాతవార్త) :*



ముఖ్యమంత్రి కెసిఆర్ 15న అనగా బుధవారం కొండగట్టుకు వస్తున్న సందర్భంగా మంగళవారం పలు పార్టీల నేతలను పోలీసులు ముందస్తుగా అరెస్టులు చేశారు.బుగ్గారంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి,బుగ్గారంకు చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దనేని శంకర్,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాక్షులు నగునూరి నర్సాగౌడ్‌లను పోలీసులు అరెస్ట్ చేసి బుగ్గారం పోలీస్ స్టేషన్‌లో అక్రమంగా నిర్బంధించారు.

## రామగుండం బిఆర్ఎస్ తెరపైకి కోలేటి దామోదర్

**- సిఎం ఆదేశమే తరువాయి...**

*గోదావరిఖని, (ప్రభాతవార్త).*



పెద్దపల్లి జిల్లా రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం (జనరల్) స్థానానికి రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదర్ టికెట్ కోసం తెరపైకి వచ్చారు. టిఆర్ఎస్-బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు సన్నిహిత సంబంధాలున్న కోలేటి దామోదర్ ఎమ్మెల్యే స్థానానికి టికెట్ కావాలని కోరడం ఈ ప్రాంతంలో చర్చనీ యాంశంగా మారింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక టిఆర్ఎస్ పార్టీలో చేరిన కోలేటి దామోదర్ 2017 నుంచి రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ ఛైర్మన్‌గా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కీలకమైన క్యాబినెట్ హోదాలో ఉన్న ఈ పదవీతోపాటు ఆయన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు రామ గుండం పారిశ్రామిక ప్రాంతం లో సేవా కార్యక్రమాలు సైతం కోలేటి ట్రస్ట్ ద్వారా ఆయన నిర్వహిస్తున్నారు. ఈ మేరకు అసెంబ్లీ టికెట్ విషయంలో ఆచీ తూచీ సంప్రదింపులు జరిపాకే కోలేటి దామోదర్ ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. పార్టీ అధినేత సిఎం కెసిఆర్ ఆదేశానుసారం తాను రామ గుండం బరిలో దిగుతున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. మొత్తం మీద దామోదర్ టికెట్ ఆశించడంతో రామగుండం రాజకీయ వర్గాల్లో చర్చగా మారింది.




# రాచపల్లిలో ప్రారంభోత్సవానికి నోచుకోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం

ప్రభాతవార్త, ఇల్లందకుంట :

దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వలేదన్న సామెతలాగా తయారయ్యింది రాచపల్లి ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నూతన భవనం పరిస్థితి. వివరాల్లోకి వెళితే ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామంలో కటంగూరి పార్థసారథిరెడ్డి తన తండ్రి కటంగూరి తిరుపతిరెడ్డి స్మారకార్థం తాము నివసించిన తమ ఇంటి ప్రాంగణమైన నాలుగు గుంటల స్థలాన్ని ఊరికి ఉపయోగపడాలనే సదుద్దేశ్యంతో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం కోసం గ్రామ పంచాయితీకి భూదానం చేశారు. ఈ భవన నిర్మాణానికి 20 లక్షల అంచనా వ్యయంతో అప్పటి వైద్యఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమశాఖా మంత్రి ఈటెల రాజేందర్ డిసెంబర్ 17, 2019న శిలాఫలకం గావించారు. తదుపరి ప్రభుత్వం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ నిధులతో




భవనాన్ని నిర్మించగా ఆ భవనం పూర్తి అయి దాదాపు సంవత్సరం గడిచినా ఇంతవరకు ప్రారంభోత్సవానికి నోచుకోలేదని గ్రామస్తులు విచారణను వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై కాంట్రాక్టర్ ఎర్రబెల్లి సంపత్‌రావును వివరణ కోరగా తాను ఈ భవనాన్ని సంవత్సరం క్రితమే పూర్తి చేశానని కొన్ని కారణాల వల్ల గత రెండు నెలల క్రితం సంబంధిత డిపార్ట్‌మెంట్‌కు అప్పచెప్పడం జరిగిందని, కాని వారు ఎందుకు ఇంత వరకు ప్రారంభించలేదో తనకు తెలియదన్నారు. ప్రస్తుతం నిర్మానుష్యంగా ఉన్న ఈ భవనం కోతులకు అడ్డాగా మారి, ఈ భవనంపై నిర్మించిన వాటర్ ట్యాంక్ మరియు పైపులను ధ్వంసం చేస్తున్నాయని, ఇప్పటికైనా ఈ భవనాన్ని ప్రారంభించక పోతే శిథిలావస్థకు చేరుకుంటుందని గ్రామ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. కావున గ్రామ సర్పంచ్, పాలకవర్గం, బీఆర్ఎస్ నాయకులు, సంబంధిత అధికారులు స్పందించి తొందరగా ప్రారంభించేలా చర్యలు చేపట్టి, దాని ద్వారా గ్రామ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించే దిశగా అడుగులు వేయాలని ప్రాధేయపడుతున్నారు.

## క్రీడలు శారీరదారుడ్యానికి దోహదపడుతాయి

### - వివిఎస్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హనుమకుమార్

హుజూరాబాద్, ప్రభాతవార్త :



క్రీడలు శారీర దారుడ్యానికి ఎంతగానో దోహదపడుతాయని విఎస్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వివిఎన్ హనుమకుమార్ అన్నారు. బుధవారం సింగాపూర్ గ్రామంలోని విఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు బహుకరించిన టీ షర్టులు, క్రీడా పరికరాలను ఆయన అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. క్రీడల్లో రాణించిన విద్యార్థులకు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి సిద్దమల్ల విజయ్, అధ్యాపకులు శ్రీనివాస్, తిరుపతి, సతీష్, అజయ్, హరీష్, రజిత, శారద, కోమల, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్

హుజూరాబాద్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక గాంధీనగర్‌లో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని ఆయన తెలిపారు. రైతుబంధు, రైతు భీమా, వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత విద్యుత్, దళితబంధు, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, కౌన్సిలర్లు ముక్క రమేష్, పాల కిషన్, తోట రాజేంద్రప్రసాద్, నాయకులు మంద రమేష్ (ఆర్‌కె) తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ సిఐ గా పర్ష రమేష్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ సిఐ గా నూతన బాధ్యతలు చేపట్టిన పర్ష రమేష్ ను బుధవారం మర్యాదపూర్వకంగా ఎల్ఎండి ఎస్ఐ ప్రమోద్ రెడ్డి, గన్నేరువరం ఎస్ఐ మామిడాల సురందర్ లు కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అపర భద్రాద్రిలో సీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలంపాటల నిర్వహణ

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



కరీంనగర్ డివిజన్ దేవాదాయ ధర్మాదాయ పరిశీలకులు పి.సత్య నారాయణ, ఆలయ కార్యనిర్వహణ అధికారి కందుల సుధాకర్, ఆలయ సిబ్బంది, టెండరు దారుల సమక్షంలో శ్రీరామనవమి వార్షిక బ్రహోత్సవాల సందర్భంగా బుధవారం దేవస్థానం ఆవరణలో సీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలంపాటను నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు మాసములు కొబ్బరి కాయలు అమ్ముకొనే హక్కు లైసెన్స్‌కు రూ. 4,11,111 వచ్చాయని, గత సంవత్సరము కంటే ఈ సంవత్సరము రూ. 38,111 ఎక్కువగా వచ్చాయని, అలాగే 10 నెలలు కొబ్బరి కాయలు, పూజా సామాగ్రి అమ్ముకొని హక్కు లైసెన్స్‌కు గాను రూ. 3,00,00 వచ్చాయని, గత సంవత్సరము కంటే ఈ సంవత్సరము రూ. 49,500 ఎక్కువగా వచ్చాయని తెలిపారు. అలాగే మిగిలిన బహిరంగ వేలములు కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకొను హక్కు, పేలాల పుట్నాలు అమ్ముకొను హక్కు లైసెన్స్‌కు గాను ఈనెల 22న వేలం నిర్వహిస్తామని ఆలయ ఈవో కందుల సుధాకర్ తెలిపారు.

## మార్చి 31 నుంచి స్మార్ట్ కార్డుల నిలిపివేత

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

రాజీవ్ రహదారిపై మండలంలోని రేణికుంట టోల్‌గేట్ ద్వారా జారీ చేసిన స్మార్ట్ కార్డు సేవలను మార్చి 31 నుంచి నిలిపివేయనున్నట్లు రహదారి నిర్వహణ సంస్థ హెచ్‌కేఆర్ ప్రతినిధులు తెలిపారు. స్మార్ట్ కార్డుకు బదులుగా ఫాస్ట్ ట్రాక్‌ను ప్రతి ఒక్కరు మార్చుకోవాలని సూచించారు. ఈ సేవలు టోల్‌గేట్‌కు 20 కిలోమీటర్ల లోపు ఉన్న వారికే వర్తిస్తాయని తెలిపారు. ఫ్రీ ఫాస్ట్ ట్రాక్ కోసం వెహికల్ ఆర్సీ, ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్టు సైజ్ ఫోటో తీసుకుని హెచ్‌కేఆర్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## సీతారామాంజనేయ స్వామి దేవాలయ ప్రారంభ పూజ కార్యక్రమం

### - పాల్గొన్న కెసిఆర్ సేవా దళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొద్దుల లక్ష్మణ్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



సీతారామాంజనేయ స్వామి దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం జరుగగా, కెసిఆర్ సేవా దళం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేలుకుంట గ్రామంలో రామాలయం నిర్మించిన 1991-92 10వ తరగతి బ్యాచ్ వారిని ఆయన అభినందించారు. ఆలయ నిర్మాణంలో తనను కూడా భాగస్వామిని చేసినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తన తండ్రి కీర్తిశేషులు బొద్దుల నారాయణ జ్ఞాపకార్థం 1,00,116 రూపాయలు నిర్మాణానికి విరాళం అందించడం జరిగిందని అన్నారు. అలాగే 7వేల సంవత్సరాల క్రితం త్రేతా యుగంలో జరిగిన రామాయణం గాధను ఇప్పటికీ కూడా ఆదర్శంగా తీసుకుంటున్నామని అన్నారు. శ్రీరాముడిని ఆదర్శంగా తీసుకొని మన జీవితం గడపాలని అన్నారు. రామాయణంలో తండ్రి మాట జవదాటని కొడుకుగా శ్రీరాముడు, భర్త తోడు వీడని సీతమ్మ తల్లి, రామలక్ష్మణుల అన్నదమ్ముల అనుబంధం నేటికీ ఆదర్శప్రాయమని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సొల్లు పద్మ శ్యాం, ఉప సర్పంచ్ చొప్పరి నర్సింగం, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చాతల్ల కాంతయ్య, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు దండె వెంకటేశ్వర్లు, చిప్ప శ్రీకాంత్, నీవూరి మల్లేశం, పెద్ద ఎత్తున గ్రామస్తులున్నారు.

## కొండగట్టు సమీపంలో ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ

### -- బస్ కండక్టర్ అక్కడికక్కడే మృతి

### -- 8 మంది ప్రయాణికులకు గాయాలు

మల్యాల, ప్రభాత వార్త:

కరీంనగర్ - జగిత్యాల ప్రధాన మార్గంలోని కొండగట్టు బలవంతాపూర్ స్టేజీల మధ్య బుధవారం తెల్లవారుజామున ఆర్టీసీ బస్సును లారీ ఢీకొన్న ప్రమాదంలో బస్ కండక్టర్ మృతి చెందాడు. బుధవారం తెల్లవారుజామున 4.20 ప్రాంతంలో జగిత్యాల నుండి వరంగల్ కు ఆర్టీసీ బస్ డిపో కు చెందిన ఆర్టీసీ సూపర్ ఎక్స్‌ప్రెస్ బస్సు టిఎస్ 21 జడ్ 0038 బయలుదేరగా, బలవంతపూర్ స్టేజీ సమీపంలో ఎదురుగా కర్ర లోడ్‌తో లారీ (ఆర్‌జె 13 ఆర్ఎఫ్ 5992) డ్రైవర్ అతివేగంగా ఆజాగ్రత్తతో వచ్చి ఎదురుగా వస్తున్న ఆర్టీసి బస్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో లారీ అదుపుతప్పి బోల్తా పడగా, లారీ వేగంగా బస్సును ఢీకొనడంతో బస్సు కండక్టర్ బొల్లం



సత్తయ్య (55) అక్కడికక్కడే మృతి చెందాడు. అంతేకాకుండా బస్సులోని మరో ఎనిమిది మంది ప్రయాణికులు కూడా స్వల్పంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని జగిత్యాల ఆసుపత్రికి తరలించారు. కాగా ఈ ప్రమాదం వల్ల ప్రధాన రహదారిపై వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి. కాగా సిఎం కొండగట్టు పర్యటన ఏర్పాట్లలో ఉన్న పోలీసులు సమాచారం తెలుసుకుని వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్ క్లియర్ చేశారు. ప్రమాదంలో మరణించిన బస్ కండక్టర్ సత్తయ్య కుమారుడు ప్రవీణ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ మంద చిరంజీవి తెలిపారు.

# మల్యాల గ్రామంలో పర్యటించిన అడిషినల్ కలెక్టర్ గరీమా అగర్వాల్

ప్రభాతవార్త, ఇల్లందకుంట :
కరీంనగర్ జిల్లా అడిషినల్ కలెక్టర్ గరీమా అగర్వాల్ బుధవారం ఇల్లందకుంట మండలంలోని మల్యాల గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా 'మన ఊరు మన బడి', ఈజీఎస్ వర్క్ సైట్, ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా మల్యాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి 'మన ఊరు మన బడి' పనులను పరిశీలించి మిగిలిన పనులు త్వరగా పూర్తి అయ్యేలా చెయ్యాలని జిల్లా విద్యాశాఖా అధికారిని ఆదేశించారు. తదనంతరం వారు ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులతో బోధన విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. వారే స్వయంగా కాలమాణిని



గూర్చి బోర్డుపై వ్రాసి సమయసాన్ని గూర్చి ఎలా చెప్పాలో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్‌వీఎస్ జనార్ధన్ రావు, ఎమ్‌పిఓ వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్, జిల్లా సెక్టరల్ అధికారి ఆంజనేయులు, అసిస్టెంట్ ఇంజనీర్ రాంబాబు, పాఠశాల ఉభయ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విజేందర్ రెడ్డి, రవీందర్, గ్రామ సర్పంచ్ గురుకుంట్ల సాంబయ్య, కాంట్రాక్టర్ స్వామి, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన సాగర్ల గణేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారికి చిన్ననాటి స్నేహితులు చేయూతనందించారు. బుధవారం బాధితుని కుటుంబానికి 2010-2011 పదో తరగతికి చెందిన స్నేహితులు రూ.24 వేల నగదుతో పాటు 75 కిలోల బియ్యాన్ని అందజేశారు. గణేష్ కుటుంబానికి తాము ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## రచ్చపల్లి గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్

మంథని రూరల్ - ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధ వారం మండలంలోని రచ్చపల్లి గ్రామపంచాయితీ కార్యా లయంలో సర్పంచ్ కనవేన శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జడ్పీచైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమం 5రోజుల పాటు కొనసాగుతుందని గ్రామంలోని 18సంవత్సరాలు నిండి ప్రతి ఒక్కరు ఈ కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మిర్యాల ప్రసాదరావు, ఉపసర్పంచ్ గుర్రం సదానందం, వార్డు సభ్యులు అపాడపు నరేష్, కొల్లూరి భాగ్య, వడ్లకొండ సునిత, కార్యదర్శి హరీష్,ఎన్ఎం జ్యోతి, స్రవంతి, ఆశవర్కల్లు సునిత, రజిత, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం నూతన పాలకవర్గానికి ఘన సన్మానం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:
ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం నూతన పాలకవర్గంను రామకృష్ణ కాలనీ రెడ్డి సంఘం సభ్యులు బుధవారం సన్మానించారు. సంఘం జిల్లా అధ్యక్షులు నరహరి జగ్గారెడ్డి, ఉపాధ్యక్షులు ఇనుకొండ నాగేశ్వర రెడ్డి, గన్ను మహేశ్వర రెడ్డి, కోశాధికారి మధుకర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు దారం జగన్నాథ రెడ్డి, దాసరి రాం రెడ్డి, ద్యావ భాస్కర్ రెడ్డి, కంది అశోక్ రెడ్డి, ఏనుగు చుక్కా రెడ్డి, చింతల శ్రీనివాస్ రెడ్డి తో పాటు కార్యవర్గాన్ని గ్రామంలోని సుభాష్ నగర్ వద్ద సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కెడిసిసిబి డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, సర్పంచ్ అంజయ్య, గ్రామ సంఘం అధ్యక్షులు మల్లారెడ్డి, గ్రామస్తులు దావు రాజారెడ్డి, రవీందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రణీత్ రెడ్డిలు పాల్గొన్నారు.

## మత్స్యకార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి

### - జడ్పీ చైర్మన్ పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త



మంథని మత్స్యపారిశ్రామిక సహకార సంఘం సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలో పరిష్కరించే విధంగా తనవంతుగా కృషిచేస్తానని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. ఈ మేరకు మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పోతరవేన క్రాంతికుమార్ ఆధ్వర్యంలో బుధవారం రాజగృహంలో జడ్పీచైర్మన్‌తో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజను కలిసి వారి సమస్యలను వివరిస్తూ వాటిని పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని చేపల మార్కెట్‌లో నూతనంగా భవనాన్ని ఏర్పాటు చేయటానికి అవసరమైన నిధులను కేటాయించాలని మత్స్యశాఖ అధ్యక్షుడు కోరిన మేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ సహకారంతో త్వరలో నిధులు మంజూరు చేసేవిధంగా చూస్తామన్నారు. అదేవిధంగా మత్స్యకార్మికులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా తనవంతుగా కృషిచేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అంకరి కుమార్, గుండా సాగర్, గుండా రాజు, బయ్య రాజేశ్, మబ్బు నాగరాజు, పోలు కనకరాజు, గుండా రాజబాబు, తీగల నరేశ్, పోలు రేవంత్ పాల్గొన్నారు.

## రచ్చపల్లిలో సద్గురుసేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మండలంలోని రచ్చపల్లి గ్రామంలో శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకలను గ్రామంలోని ఎస్టీ తండావాసులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. పాతరచ్చపల్లి గ్రామం నుండి ఎస్టీ తండా యువకులు సేవాలాల్ మహారాజ్ గుడి దేవుళ్లను తీసుకవచ్చి కొత్త ఆర్అండ్ఆర్ కాలని రచ్చపల్లిలో తాత్కాలికంగా గుడిని నిర్మించి శ్రీ సద్గురు సవాలాల్ మహారాజ్ 284 జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టీ తండా యువకులు గ్రామంలో సద్గురుసేవాలాల్ మహారాజ్ దేవాలయాన్ని నిర్మించే విధంగా సహకరించాలని వారు సర్పంచ్ కనవేన శ్రీనివాస్‌ను కోరారు. సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఎస్టీల సేవలను గుర్తించలేదని తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత తీజ్‌పండుగా, సేవాలాల్ జయయంతి వేడులకను ఘనంగా నిర్వహిస్తుందన్నారు. గ్రామంలోని ప్రజలు, యువకులు అందరు కలిసి మెలసి ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వాంకుడోత్ తిరుపతి, శ్రీకాంత్, విజయ్, సతీష్, బుక్యా తిరుపతి మరియుమహిళలు పాల్గొన్నారు.




## కొచ్చగుట్టను మల్లిఖార్జునస్వామిని దర్శించుకున్న బిఆర్ఎస్ నాయకులు

ప్రభాతవార్త,గంగాధర..



గంగాధర మండలం కాచిరెడ్డిపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని కొచ్చగుట్ట మల్లిఖార్జునస్వామిని కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం డైరెక్టర్ పుల్కం అనురాధ నర్సయ్య బుధవారం దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవాలయంలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీకి సూచించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షులు మేచినేని నవీన్‌రావు,గంగాధర సింగిల్విండో చైర్మన్ దూలం బాలగౌడ్,నాయకులు ఆకుల మధుసూధన్,వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రావుపేటలో కంటి వెలుగు ప్రారంభం

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ మంతెన సంతోష్ ప్రారంభించారు. బుధ వారం గ్రామ పంచాయతీ సమీపంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగును ప్రారంభించి, ఆయన మాట్లాడారు. గ్రామంలో ఉన్న ప్రతిఒక్కరూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్థానికులకు వైద్య సిబ్బంది అందు బాటులో ఉంటూ ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేసి,అవసరమైనా వారికి అద్దాలను అందజేయడం జరుగుతుందని సర్పంచ్ మంతెన సంతోష్ అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలం కేటాయించాలి

### సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు టి స్కైలాబ్ బాబు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



పట్టణంలోని అర్హులైన నిరుపేదలందరికి ఇంటి స్థలం కేటాయించి నిర్మాణానికి నగదు అందించాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు స్కైలాబ్ బాబు అన్నారు. బుధవారం ఆర్‌డివో కార్యాలయం ఎదుట సిపిఎం అధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలను పూలదండ వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కమిటి సభ్యులు మాట్లాడుతూ మున్సిపల్ అధ్వర్యంలో అధికారులు అర్హులైన వారిని గుర్తించి అందులో డ్రా తీయడంతో కొందరికి రాని వారికి ఇంటి స్థలంతో పాటు నగదు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మూషం రమేష్, కోడం రమణ, ఎల్లారెడ్డి శ్రీధర్, అన్నల్దాస్ గణేష్,అశోక్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల మల్లన్న కళ్యాణ మహోత్సవాలు ప్రారంభం





**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలో పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామివారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. బుధవారం ఆలయ చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, ఈవో బి. సదయ్య లు పట్టు వస్త్రాలు స్వామివారికి అందజేశారు. అగ్రోదకం కృచ్ఛ్రా చరణం, శ్రీ మహాగణపతి పూజ, గౌరి పూజ, పుణ్య అవాచనం మొదలగు పూజ కార్యక్రమాలు ప్రధాన అర్చకులు డి. వీరభద్రయ్య బృందం పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మేకల మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.... గురువారం స్వామివారి కళ్యాణ మహోత్సవం జరుగుతుంది. ఈ కళ్యాణ మహోత్సవానికి దూర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ఈ కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేసి స్వామివారి కృపకు పాత్రులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, ఆలయ ఈవో బి. సదయ్య, ఆలయ ధర్మకర్తలు ఆరెల్లి మొండయ్య, డాక్టర్ సతీష్, నాడగోని శ్రీకాంత్ గౌడ్, చింతం వెంకటస్వామి కర్రె కుమారస్వామి, మూడెత్తుల శ్రీనివాస్ పెగడ రమేష్, జూనియర్ అసిస్టెంట్ ఎం. కుమారస్వామి పాల్గొన్నారు.

## శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మించడం అభినందనీయం జూలపల్లి జెడ్పీటిసి బొద్దుల లక్ష్మణ్

**ఎలిగేడు,ప్రభాతవార్త :** జూలపల్లి మండలం తెలుకుంట గ్రామంలో పురాతన శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయాన్ని 1991,92.10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు చందాలు వేసుకొని దేవాలయాన్ని పునర్ నిర్మించడం అభినందనీయమని కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ అన్నారు. బుధవారం శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బొద్దుల మాట్లాడుతూ వాల్మీకి రాసిన రామాయణాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుంటారన్నారు. తండ్రి మాట జవదాటని శ్రీరాముడు తన తమ్ముళ్లను ఇప్పటికి మన కుటుంబాలు ఆదర్శంగా తీసుకుంటాయన్నారు. తన తండ్రి కీర్తిశేషులు బొద్దుల నారాయణ జ్ఞాపకార్థం ఒక లక్ష 116 రూపాయలు దేవాలయ పునర్నిర్మాణం కోసం అందించడం నాకు సంతోషాన్ని ఇచ్చింది అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సొల్లు పద్మ,ఉపసర్పంచి చొప్పరి నర్సింగం,



టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చాతల కాంతయ్య, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దండే వెంకటేశ్వర్లు, చిప్ప శ్రీకాంత్,నీవూరి మల్లేశంలతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మీడియాకు అనుమతి నిరాకరణ

- కొండకింద ఓవసతి గృహంలో మీడియాకు అనుమతి
- మీడియాకు సమాచారం కోసం ఏర్పాటు చేసిన
- ఎల్ఇడి స్క్రిన్లు పనిచేయని వైనం - తీవ్ర ఇబ్బందులు పడ్డ విలేకరులు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** సీఎం కేసిఆర్ కొండగట్టు శ్రీ అంజనేయా స్వామి ఆలయా పుణ నిర్మణంలో భాగంగా బుదవారం కొండగట్టుకు సీఎం కేసిఆర్ చేరుకోని పత్యేక పూజలు, ఆలయా పరిసరాలు పరశీలన, అధికారులు, మంత్రులతో సమీక్షసమావేశం నిర్వహించారు. కాని సీఎం కేసిఆర్ కొండగట్టు పర్యాటణకు వస్తున్నట్లు సమాచారం మేరకు కరీంనగర్, జగిత్యాల జిల్లాల నుండి ప్రింట్, ఎలాక్ట్రానిక్ విలేకరులు కవరేజి కోసం వచ్చారు. విలేకరులకు పాసులు ఇచ్చారు కాని కొండగట్టు కింద నే ఏర్పాటుచేసిన ఓ వసతి గృహంలో మీడియాకు సమాచారం కోసం ఎల్ఇడి స్క్రిన్లు ఏర్పాటు చేశారు కాని అది సక్రమంగా పనిచేయలేదు. అంతే కాకుండా సౌండ్ రాలేదు. కొండపైన నెట్ వర్క్లేక సక్రమంగా లైవ్ పనిచేయక పోవడంతో గంటల తరబడి విలేకరులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సీఎం పర్యాటణలో ఎం జరిగిందో సీఎం కేసిఆర్ ఒకరి ఇద్దరిపై అగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం, ఏ విషయం సక్రమంగా తెలియలేదని, ఎలాక్ట్రానిక్ మిడియా అఫ్డేట్ లైవ్ ఇవ్వలేక పోయామని, ఇంత దూరం వచ్చి ఇక్కడ నిరిక్షించడం ఏమిటని అసహనం వ్యక్తం చేశారు.

# బస్సు ప్రమాద మృతుల కుటుంబాలను పరామర్శించని సిఎం కేసీఆర్

- ముఖ్యమంత్రి పర్యటనకు అక్రమ అరెస్టులు చట్ట వ్యతిరేకం
- సెక్షన్ 151ను దుర్వినియోగం చేస్తున్న ప్రభుత్వం
- ఈ అరెస్టులను ఖండిస్తున్నాము
- టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొ.కోదండరాం

**బుగ్గారం,ప్రభాతవార్త :** కొండగట్టు ఘాట్ రోడ్డు బస్సు ప్రమాదంలో మరణించిన కుటుంబాలను పరామర్శించేందుకు కెసిఆర్ ఎందుకు వెళ్లలేదని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొ.కోదండరాం ప్రశ్నించారు.ముఖ్యమంత్రి కెసిఆర్ కొండగట్టు పర్యటన అక్రమ అరెస్టుల సందర్భంగా బుధవారం ప్రొ.కోదండరాం స్పందించారు.అక్రమ నిర్బంధాల పట్ల మండిపడ్డ ఆయన ఒక ప్రకటన జారీ చేశారు.కొండగట్టు బస్సు ప్రమాదంలో అనేక మంది దుర్మరణం చెంది,వందల కుటుంబాలు చిన్నాభిన్నం అయితే ఈ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎందుకు స్పందించలేదని కోదండరాం విమర్శించారు.ఇప్పటికైనా బస్సు ప్రమాద బాధిత కుటుంబాలను అందరినీ కెసిఆర్ పరామర్శించాలన్నారు.ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆ బాధిత కుటుంబాలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి కెసిఆర్ కొండగట్టు పర్యటన సందర్భంగా తెలంగాణ జన సమితి నాయకులు,రాష్ట్రరైతు విభాగం అధ్యక్షులు కంతి మోహన్రెడ్డి,జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డిలతో పాటు కాంగ్రెస్,బిజెపి నాయకుల అక్రమ అరెస్టులను తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు,ఉద్యమాల రథసారథి ప్రొ.కోదండరాం తీవ్రంగా ఖండించారు.ముఖ్యమంత్రి కెసిఆర్తో పాటు మంత్రి వర్గంలో ఉన్న ఆయన కుటుంబ సభ్యులు ఏ జిల్లా పర్యటనకు వెళ్లితే ఆ జిల్లాలో ఉన్న అన్ని పార్టీల నాయకులను సెక్షన్ 151 కింద అరెస్టు చేస్తున్నారని అన్నారు.తీవ్రమైన నేరం జరిగే అవకాశం ఉండి,అరెస్టు చేయకపోతే ఆ ప్రమాదాన్ని ఆపలేని పరిస్థితి తలెత్తుతుందని తెలితే తప్ప సెక్షన్ 151ని వాడరాదని కోదండరాం స్పష్టం చేశారు. సెక్షన్ స్వభావాన్ని మరిచి, ప్రభుత్వం దాన్ని రాజకీయ ప్రత్యర్థుల



పైన విచ్చలవిడిగా ప్రయోగిస్తున్నదని కోదండరాం మండిపడ్డారు.ప్రభుత్వం చేస్తున్న సెక్షన్ 151 దుర్వినియోగాన్ని ఖండిస్తున్నామని,అరెస్ట్ చేసిన తెలంగాణ జన సమితి నాయకులను,ఇతర ప్రతిపక్ష నాయకులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్రంలో మరోసారి ఇలాంటి అరెస్టులు జరిగితే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు సిద్ధం అవుతామని ఆయన కెసిఆర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## వైభవంగా జరిగిన పర్వతాల మల్లన్న కళ్యాణం



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మంగపేట గ్రామ పరిధిలోని నూనేటిపల్లిలో శ్రీ పర్వతాల మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం,పెద్దపట్నం మహోత్సవాన్ని యాదవులు ఒగ్గుకళాకారులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ పర్వతాల మల్లన్న ఉత్సవాల మంగళవారం నుండి ప్రారంభమై నేటి కళ్యాణంతో, పెద్దపట్నం, మహోత్సవంతో ఉత్సవాలు ముగుయనున్నాయి. శ్రీ పర్వతాల మల్లన్న కళ్యాణోత్సవ సందర్భంగా ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఒగ్గు కళాకారులచ్చే కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించి ఒగ్గు కళాకారులచే రంగురంగులతో పెద్ద పెట్నాని వేసి దేవుని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. కళ్యాణంలో ఎంపీపీ నూనెటి సంపత్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పెద్దపల్లి దాసరి మనోహర్రెడ్డి,మాజీ ఎమ్మెల్యే చింతకుంట రమణారావు,ఓదెల జడ్పిటిసి గంట రాములు,మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ పాల్గొని స్వామి వారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుర్ర మంగ సదానందం,యాదవ సంఘం అధ్యక్షుడు నూనేటి వెంకటేష్,నూనేటి రమేష్, మల్లయ్య, రాజమల్లు, రాజయ్య, సుదానందం, శ్రీనివాస్, కొమురయ్య, కుమార్, స్వామి, నాయకులు గొడుగు రాజకొమురయ్య, జిన్నా రామచంద్రం రెడ్డి,కూకట్ల నవీన్ యాదవ్, నారాయణ, యాదవ సంఘ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బొమ్మనపల్లిలో ప్రజా గోస- బీజేపీ భరోసా యాత్ర

### బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మాడ వెంకట్రెడ్డి

**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో బుధవారం రోజున ప్రజా గోస బీజేపీ యాత్ర కార్యక్రమంలో భాగంగా స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీజేపీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మాడ వెంకట్రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ కేసీఆర్ రైతులకు ఇస్తామని చెప్పిన ఉచిత ఎరువులు ఇప్పటి వరకు ఒక్క బస్తా కూడా ఇవ్వలేదని, కేంద్ర ప్రభుత్వం మాత్రం రైతులకు అందిచే ఎరువులకు పెద్ద మొత్తంలో సబ్సిడీ ఇస్తున్నారని అన్నారు. లక్ష రుణ మాఫీకి ఇప్పటి వరకు అతీ, గతి లేదన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి సంబంధించిన పనిముట్లను సబ్సిడీ రూపంలో రైతులకు ఇచ్చేవారు. అదే ఇప్పుడు రైతు బంధు ఇచ్చి మిగితా అన్నింటిని ఎత్తివేసిందన్నారు. ఇలా ప్రజలను మభ్య పెడుతూ గందరగోళానికి గురి చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ఇచ్చే నాణ్యమైన ఉచిత విద్యుత్ను కూడా ఇవ్వకుండా, కోతలు పెడుతున్న విషయాన్ని రైతులు గమనిస్తున్నారని వెంకట్రెడ్డి అన్నారు. ఈ కార్యమ్రంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు దుడ్డెల లక్ష్మినారాయణ, ప్రధాన కార్యదర్శి పైడిపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కంది శంకర్, బూత్ అధ్యక్షులు అరెళ్ళ శ్రీనివాస్, నిమ్మ రమాకాంత్ రెడ్డి, మామిడి రమేష్, సుంకరపెల్లి రాకేష్, మండల కార్యవర్గ సభ్యులు మామిడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంపిపి-ఎంపిడిఓల మధ్య వార్

## పరిషత్ నిధుల పంపకాలపై ఎంపిడి పెత్తనం-ఎంపిపి
## ప్రభుత్వ నిబంధనల మేరకే-ఎంపిడిఓ
## ప్రజలముందే నిధుల పంపకం మాట యుద్ధం...
## ఎంపిపి కార్యలయంలో మధ్యలోనే లేచివెళ్లిన అదనపు కలెక్టర్.?

రామగిరి,ఫిబ్రవరి15,ప్రభాతవార్త

రామగిరి మండల మహిళ ఎంపిపి అధికారాలను మండల ఎంపిడిఓ, సంబంధిత అధికారులు మహిళ ఎంపిపి అని చూడకుండా అగౌరవపరుస్తూ, ఎంపిపి అధికారాలను అనగదొక్కుతూ పరిషత్ నిధుల పంపకంపై ఎంపిడిఓ పెత్తనం చెలాయిస్తున్నాడని రామగిరి ఎంపిపి ఆరెళ్ళి దేవక్క చేస్తూ సోషల్ మీడియాలో ఆరోపణలు, అదే విధంగా ప్రభుత్వ నిబంధనలతో వివిధ పనుల నిర్వహణ మేరకేనని ఎంటీసీలకు నిధులు కేటాయించామని ఎంపిడిఓ ఇనుముల రమేష్ ప్రకటన వీరిద్దరి మధ్యలో జరుగుతున్న



నిధుల పంపకం వార్ బుధవారం రామగిరి మండలంలోని ఆదివారంపేట్ గ్రామా పంచాయితీ కార్యలయం ఆవరణలో ఆ గ్రామా ప్రజల ముందు ప్రత్యక్షంగా అక్కడే ఉన్న పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్(లోకల్ బాడీస్) ముందు బట్టబయలైంది. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని మహిళ ఎంపిపి ఆరెళ్ళి దేవక్క వర్సెస్ రామగిరి ఎంపిడిఓల మధ్య నిధుల పంపకంపై గత కొద్ది రోజులుగా వార్ కొనసాగుతుంది. అయితే ఇటీవలే రామగిరి మండలంలోని ఎంపిటీసీలకు ఆయా గ్రామాల్లోని పనులకు నిధులను కేటాయించారు. అయితే కేటాయింపుల్లో ఎంపిపికి సంబంధం లేకుండా పంపిణీలో తనకు సమాచారం లేకుండా చేశారని ఎంపిపి ఆరోపించారు. అదే విధంగా మహిళ ఎంపిపి అధికారాలను మండల ఎంపిడిఓ, సంబంధిత అధికారులు మహిళ ఎంపిపి అని చూడకుండా అగౌరవపరుస్తూ, ఎంపిపి అధికారాలను అనగదొక్కుతూ పరిషత్ నిధుల పంపకంపై ఎంపిడిఓ పెత్తనం చెలాయింస్తున్నాడని రామగిరి ఎంపిపి ఆరేళ్ళి దేవక్క ఇటీవలే బహి రంగంగా ఆరోపణలు చేస్తూ సోషల్ మీడి యాలో 9న ప్రకటన చేశారు. దీంతో మధ్యలో జోక్యం చేసుకున్న అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ ప్రజాపరిషత్ కార్యలయంలో సంబంధిత ఎంపిపి, ఎంపిడిఓ, ఎంపిటీసీలతో సమావేశమ్యారు. ఈక్రమంలో కూడా ఎంపిపి తనకు సంబంధం లేకుండా పంపిణీ చేయడం జరిగిందని, అదే విధంగా ప్రభుత్వ రూల్ ప్రకారం పంపిణీ చేశానని ఎంపిడిఓల మధ్య వార్ మళ్ళీ జరిగింది. ఈక్రమంలో సద్దుమునగని వార్‌తో మధ్యలోనే జిల్లా అదనపు అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ వెళ్లారని.? తెలిసింది, దీనిపై అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌ను సంప్రదించగా అందుబాటులోకి రాలేదు. దీంతో పరిషత్ నిధుల పంపకం పంచా యితీ ఎప్పుడు కొలిక్కి వస్తాదో.? ఆయాగ్రామాల్లో పనులు ఎప్పుడు ప్రారంభంమైతావో అని పలువురు నాయకులు, ప్రజలు ఆవేవన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజాచైతన్యయాత్రతో ప్రజల్లో పట్టుసాధిస్తున్న సునీల్‌రెడ్డి

## - యూత్‌ను ఆకట్టుకుంటున్న బిజెపి పాదయాత్ర
## - నేటి నుండి మల్హర్‌రావు మండలంలో యాత్ర ప్రారంభం

మంథని - ప్రభాతవార్త

తెలంగాణ శాసనసభకు షెడూ ్యల్ ప్రకారం డిసెంబర్‌లో ఎన్నికలు జరుగనుండగా మంథని నియోజకవర్గంలో భారతీయ జనతాపార్టీ ప్రజాచైతన్య యాత్రల పేరుతో గ్రామాల్లో పాదయాత్రను నిర్వహిస్తూ ఇంటింటికి బిజెపి గుర్తును పరిచయం చేస్తూ ప్రజల్లో బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి పట్టుసాధిస్తున్నారు. నియోజకవర్గంలో అధికార బిఆర్ఎస్ పార్టీ కాని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకాని ఎన్నికల వ్యూహాలను ఇంకా అమలు చేయకున్నను బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి తన ఎన్నికల ప్రచారాన్ని మాత్రం పాదయాత్ర రూపంలో ఇప్పటినుండే మొదలు పెట్టారు. ఇప్పటి నుండి నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్య లను తెలుసుకుంటూ వారికి చేరువ కావటానికి చేస్తున్న ప్రయత్నంలో సునీల్‌రెడ్డి సఫలం అవుతున్నారు. ప్రజాచైతన్య యాత్ర పేరుతో మంథని నియోజకవర్గంలోని ప్రతి మండలం లోని ప్రతి గ్రామంలో పాదయాత్ర చేస్తూ గ్రామంలోని సమస ్యలను తెలుసుకుంటూ ప్రతి గడపకు వెళ్లి వారికి భారతీయ జనతాపార్టీ గురించి వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో బిజెపి కమలం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్తిస్తున్నాడు. దీనిలో భాగంగా మంథని నియోజకవర్గంలోని మహాదేవపూర్, మహాముత్తారం, పలిమెల మండలాల్లో ప్రజాచైతన్య యాత్ర పేరుతో పాదయాత్ర నిర్వహించి తన ప్రచారాన్ని సునిల్‌రెడ్డి పూరి ్త చేశారు. నేటి నుండి మల్హర్‌రావు మండలంలో పాదయాత్ర



ప్రారంభించటానికి కార్యకర ్తలు నాయకులు ఏర్పాటుచేశారు. ప్రజాచైతన్య యాత్రలో భాగంగా ప్రతిరోజు ఒక గ్రామంలో బహిరంగ సభను సైతం నిర్వహిస్తూ అధికార బిఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ లు నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమిటో వివరిస్తూ అభివృద్ధి చేయటానికి తనకు ఒక అవకాశం ఇవ్వాలని సునిల్‌రెడ్డి అభ్యర్థిస్తున్నారు. ఇదిలా ఉండగా బిజెపి చేపట్టిన ప్రజాచైతన్య యాత్ర లో భాగంగా ఎక్కువ శాతం యువకులు ఉత్సా హాంగా పాదయాత్రలో పాల్గొంటున్నారు. అదేవిధంగా యువత ప్రతి గ్రామంలో పదుల సంఖ్యలో బిజెపి పార్టీలో చేరుతున్నారు. యువ కులను ముందుకు తీసుకెళ్లటానికి సునీల్‌రెడ్డి అనేక రంగాల్లో ప్రయత్నం చేస్తుండటంతో నియోజక వర్గంలో యువత బిజెపి వైపు మొగ్గ చూపుతు న్నారు. యవతతో పాటు మహిళలు, వృద్దులను సైతం బిజెపి వైపు తిప్పుకోవటానికి సునిల్‌రెడ్డి ఈ పాదయాత్రను ఉపయో గించు కుంటున్నారు. మహాదేవపూర్, మహాముత్తారం, పలిమెల మండలాల్లో నిర్వహించిన పాద యాత్రలో ప్రజల నుండి మంచి స్పందన రావటంతో మరింత ఉత్సా హాంతో నేటి నుండి మల్హార్ మండలంలో పాదయా త్రను నిర్వహించ నున్నారు. ఎన్నికలకు మరో 9నెలల గడువు ఉండగా ఇప్పటి నుండే భారతీయ జనతాపార్టీ ప్రజల్లో ఉండేవిధంగా కార్యక్రమాన్ని రూపొందించు కుని ముందుకు పోతుండటం పట్ల బిజెపి అదిష్టానం సైతం సునిల్‌రెడ్డిని అభినం దిస్తుంది. మంథని నియోజకవర్గలో బిజెపి చేపట్టిన ప్రజాచైతన్య యాత్ర మాదిరిగానే మిగిలిన నియోజకవర్గంలో కూడ పాదయాత్రలు చేపట్టాలని అదిష్టానం ఆయా నియోజకవర్గాల నాయకులకు సూచించినట్లు తెలిసింది. ఏది ఏమైన బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి చేపట్టిన ప్రజాచైతన్యయాత్రతో నియోజకవర్గంలో బిజెపి మంచి మైలేజి వస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# జాతీయ స్థాయికి ఎంపికైన గురుకుల విద్యార్థికి సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల పాఠశాలకు చెందినవిద్యార్థి జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ ఎంపిక కావడంతో గురుకుల పేరెంట్స్ కమిటి ఆద్వర్యంలో విద్యార్థినిని సన్మానించి అభినందించారు. ఈ మేరకు పాఠశాలకు చెందిన తమ్ముడి మానస నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్‌లో నిర్వహించిన బాల్ బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో విద్యార్థిని పేరెంట్స్ కమిటి ఆద్వర్యంలో ఘనంగా సన్మానించి జాతీయ స్థాయిలో గురుకుల పాఠశాలకు పేరు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల పిడి శారదను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపల్ స్వాతి పెరెంట్స్ కమిటి చైర్మెన్ సంబోజి శేఖర్,పెరెంట్స్ కమిటీ నాయకులు విజయ్ అజయ్‌కుమార్, సత్తయ్య, వెంకటేష్, శంకర్, లిఖిత, సంపత్, సదానందం, లచ్చయ్య, శ్రీనివాస్,ప్రభాకర్, సుధాకర్, శంకర్ రెడ్డి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# వరి పంటలో తడి పోడి విధానం పాటించాలి

రామడుగు ప్రభాతవార్త:



వరి పంట వేసిన రైతులు పొలాన్ని ఆరబెడుతూ నీరు పెట్టాలని వ్యవసాయ అధికారి గోవర్దన్ తెలిపారు. బుధవారం మండలంలోని వెలిచాల గ్రామ పంచాయితి కార్యాలయంలో పద్మపాని స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన రైతులకు అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ విధానం పాటించడం వలన రైతులకు 10 నుండి 15 శాతం వరకు పంట దిగుబడి పెరుగుతుందని, దోమపోటు చీడపీడల బెడద తగ్గుతుందని,దీంతో రైతుకు పంట పెట్టుబడి ఖర్చు తగ్గడంతో పాటు వాతావరణ కాలుష్యం నివరించగలుగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మపాని స్వచ్ఛంద సంస్థ ఫీల్డ్ కో ఆర్డినేటర్ జి. రవీందర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలి

## - ఎంపీపీ రమాదేవి

ఎలిగేడు,ప్రభాతవార్త :

క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని జూలపల్లి ఎంపీపీ కూసుమట్ల రమాదేవి అన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు పుట్టినరోజును పురస్కరించుకొని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి నిర్వహిస్తున్న కేసీఆర్ కప్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి ఎస్ఐ కే.వెంకటకృష్ణతో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటి ఎన్నిక

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ గ్రామంలో ఆల్ ఇండియాఅంబేద్కర్ యువజన సంఘం తిమ్మాపూర్ మండల అధ్యక్షులు పారునంది జలపతి ఆధ్వర్యంలో నిర్వహించిన సంఘ సమావేశానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు, గ్రామ సర్పంచ్ మీసాల అంజయ్య, ఆల్ ఇండియా యువజన సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాంబారి కొమురయ్య లు మాట్లాడుతూ.... అంబేద్కర్ వారసులుగా వారి ఆశయాలకు పాటుపడుతూ ప్రతి ఇంట్లో బాబా సాహెబ్ అంబేద్కర్ ఫోటో పెడుతూ వారి ఆశయ సాధనకు తమ వంతు కృషి చేయాలని సంఘ సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా నూతన



కమిటిని ఎన్నుకోవడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షులుగా కిన్నెర అంజి, ప్రధాన కార్యదర్శిగా అల్వాల అనిల్, గౌరవ సలహదారులుగా అల్వాల తాపాల్, ముఖ్య సలహదారులుగా అల్వాల రాజయ్య, ఉపాధ్యక్షులుగా రోడ్డ శ్రీకాంత్, కల్లెం బాలస్వామి, ఇనుకొండ సంపత్, అల్వాల అనిల్, కార్యదర్శులుగా అల్వాల చందు, దావు అనిల్ బాబు, కోశాధికారిగా ఇనుకొండ నరేష్, ప్రచార కార్యదర్శిగా కవ్వంపల్లి ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులుగా గంధం అంజి, గంధం రాజు, బోడుపర్తి వెంకటేష్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఐఏవైఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వంతడుపుల సంపత్, సహాయ కార్యదర్శిగా కోయాడ మురళి, నాయకులు గడ్డం అనిల్, నియోజకవర్గ సీనియర్ నాయకులు సంగుపట్ల మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, గౌరవ అధ్యక్ష సలహదారులు బొర్రా రవీందర్, దుర్గం రాజమల్లయ్య, మండల ఉపాధ్యక్షులు తూర్పు అజయ్, తాళ్ళపల్లి నందకిషోర్, మండల ప్రచార కార్యదర్శి ఆలువాల సంపత్, కోశాధికారి గాజ సాగర్, గోదారి కనుకయ్య, గ్రామానికి చెందిన పలువురు అంబేద్కర్, సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆసుపత్రి అభివృద్ధిపై సమావేశం

**చందుర్తి, ప్రభాతవార్త :**

చందుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వాసుపత్రిలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని బుధవారం ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చేపట్టే అభివృద్ధి పనులు, ఇతర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీపీ లావణ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చందుర్తిలో ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి కోటి 56 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందన్నారు. మండలంలో కంటి వెలుగు కార్యక్రమం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇక్కడ పనిచేసిన వైద్యాధికారి మసూద్ నెలరోజుల క్రితం బదిలీపై వెళ్లడంతో ఆసుపత్రి నిర్వహణ సక్రమంగా లేదని కమిటీ సభ్యులు ఆరోపించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని కోరారు. ఈ



సమావేశంలో రామన్నపేట సర్పంచి దుమ్ము అంజయ్య, వైస్ ఎంపీపీ మందాల అబ్రహం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

**- సింగిల్విండో చైర్మన్ శ్రీనివాస్**

**చందుర్తి, ప్రభాతవార్త :**

పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని చందుర్తి సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల కొరకు సాయంత్రం వేళలో ప్రత్యేక తరగతులు



నిర్వహిస్తుండగా విద్యార్థులకు అల్పాహారం ఇచ్చే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సాయంత్రం వేళలో అల్పాహారం తీసుకొని మంచి చదువులు చదవాలని పదో తరగతిలో ప్రతిఒక్కరూ ప్రతిభ కనబరిచి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ప్రతిరోజు ప్రత్యేక తరగతులకు ప్రతి విద్యార్థి కూడా హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి, విద్యాకమిటీ అధ్యక్షులు ఎడ్లశ్రీనివాస్, మాజీ విద్యాకమిటీ అధ్యక్షులు పిట్టల బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాజన్న సేవలో ఎమ్మెల్యే రమేష్‌బాబు

**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని బుధవారం స్థానిక శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయంలోకి చేరుకున్న ఎమ్మెల్యే దంపతులకు ఆలయ ఈవో కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో అర్చకులు ఆలయ ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకున్న అనంతరం గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి కళ్యాణ మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందించగా ఆలయ ఈవో స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి రాజు, సెస్



డైరెక్టర్ నామాల ఉమ లక్ష్మీరాజం, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్ ప్రధానమంత్రి కావాలని పాదయాత్ర చేపట్టిన సర్పంచ్

**- ఆత్మీయ స్వాగతం పలికిన సింగిల్విండో వైస్ చైర్మన్**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

కేసీఆర్ ప్రధానమంత్రి కావాలని ఆదిలాబాద్ కొమురం భీం జిల్లా నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేస్తున్న మెదక్ జిల్లా భూపతిపూర్ సర్పంచ్ లక్ష్మీనారాయణ, వారి బృందానికి తంగళపల్లి మండల కేంద్రంలో ఘన స్వాగతం లభించింది. మండల కేంద్రంలో సిరిసిల్ల సింగిల్విండో వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో పండ్లు ఫలాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువస్తున్న సీఎం కేసీఆర్ నాయకత్వం భారతదేశానికి ఎంతో అవసరమని తప్పకుండా రానున్న రోజుల్లో భారత ప్రధాని అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తంగళపల్లి వార్డు



సభ్యులు రెడ్డి పర్శరాములు, టిఆర్ఎస్ మండల యూత్ ఆర్గనైజింగ్ సెక్రటరి నేరెళ్ల అనిల్‌గౌడ్, యూత్ నాయకులు అంకారపు మహేందర్, బాలు, ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సురభి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత బస్సు సౌకర్యం

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

గ్రామంలోని నిరుపేదలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో సురభి మెడికల్ కళాశాల, సురభి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసి ప్రజలను బస్సులో తరలించి నాణ్యమైన వైద్యం అందిస్తున్నారు. అవసరమైన వారికి మధ్యాహ్న భోజనం ఉచితంగా అందించారు. ప్రతిరోజు వివిధ గ్రామాలకు సురభి హాస్పిటల్ బస్సు ఏర్పాటు చేయడం జరుగుతుంది. బస్సులో తీసుకెళ్లి చూపించుకొని మళ్లీ గ్రామంలో ఉచితంగా దింపి వెళ్ళడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. డాక్టర్ ఫీజు కేవలం 10 రూపాయలేనని, వివిధరకాల వైద్య పరీక్షలు, ఆపరేషన్లపై 50 శాతం డిస్కౌంట్, మందులపై 10 శాతం డిస్కౌంట్ అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఉచిత కంటి ఆపరేషన్లు, ఆరోగ్యశ్రీ ద్వారా అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు, ప్రెగ్నెన్సీ వాళ్లకి డెలివరీ సేవలు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.

# అదుపు తప్పి పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

**రుద్రంగి, ప్రభాతవార్త :**

రుద్రంగి మండల కేంద్రం శివారులోని రైస్ మిల్ సమీపంలో ఓ కారు అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. రుద్రంగి నుంచి మానాల వెళ్తున్న కారు అదుపు తప్పి వరి పొలం వైపు దూసుకెళ్లింది. అయితే కారులో ప్రయాణిస్తున్న వ్యక్తికి ఎలాంటి గాయాలు కాలేదు. అదే సమయంలో అక్కడే ఉన్న శివదీక్షాపరులు కారును బయటకు లాగి రహదారిపైకి చేర్చారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



తంగళపల్లి మండల బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బండి జగన్, మండల అధ్యక్షుడు గజబీంకార్ రాజన్న ఆధ్వర్యంలో లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పడిగెల మానస రాజు, సర్పంచ్ అంకారపు అనిత రవీందర్, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఎస్ఎంసి చైర్మన్ కందుకూరి రామాగౌడ్, బిఆర్ఎస్వై మండల ఆర్గనైజేషన్ కార్యదర్శి నేరెళ్ల అనిల్‌గౌడ్, బిఆర్ఎస్వై అధ్యక్షుడు ఎగుర్ల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ సిద్ధోగం

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో శ్రీరేణుక ఎల్లమ్మ సిద్ధోగం బుధవారం ఘనంగా జరిగింది. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి సిద్ధోగం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఆదివారం పోచమ్మతల్లి బోనాలు, మంగళవారం ఎల్లమ్మ బోనాలు కళ్యాణం, బుధవారం నాగవెల్లి, జాతర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్, జడ్పీటీసీ నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మాజీ ఎంపీపీ రంగు వెంకటేశంగౌడ్, స్థానిక సర్పంచ్ నేతికుంట జలపతి, శ్రీనివాస్, గౌడ సంఘం నాయకులు దర్శించుకుని పూజలు చేశారు. సిద్ధోగం కార్యక్రమంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.

## ఘనంగా మహాలింగార్చన


**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండల కేంద్రంలో మహాలక్ష్మి ఆలయ ఆవరణలో శివస్వాముల ఆధ్వర్యంలో మహాలింగార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారికి అర్చన చేశారు. స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 360 దీపాలు వెలిగించారు. అనంతరం భక్తులకు శివ స్వాముల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివస్వాములు లింగాల తిరుమల్, రాజు, పిట్టల బాబు, గోపి, కోన శ్రీను, మధుతో పాటు స్థానిక నాయకులు తిప్పని శ్రీనివాస్, పొన్నాల శ్రీనివాసరావు, చిలుక పెంటయ్య, సిరికొండ శ్రీనివాస్, చిర్రం తిరుపతి, గుట్ట ప్రభాకర్, పులి సత్యంతో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## దుప్పిపై కుక్కల దాడి..

**రుద్రంగి, ప్రభాతవార్త :**



రుద్రంగి మండల కేంద్రం శివారులోని గువ్వల బండ తండా సమీపంలో పొలాల్లోకి తాగునీరు కోసం వచ్చిన దుప్పిపై కుక్కలు దాడి చేశారు. అదే సమయంలో అక్కడే ఉన్న శివదీక్షాపరులు కుక్కలను చెదరగొట్టి దుప్పిని రక్షించారు. విషయం తెలుసుకున్న బీట్ అధికారులు అక్కడికి చేరుకోగా అప్పటికే దుప్పి అడవిలోకి పారిపోయింది.

## కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తంగళపల్లి మండలంలోని రాళ్లపేట గ్రామంలో రెండోదశ కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ పడిగెల మానస బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పర్శరాములు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గడ ఎత్తిన జడ్పిటిసి

**చందుర్తి, ప్రభాతవార్త :**

చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో రేణుక ఎల్లమ్మ సిద్ధోగం కార్యక్రమంలో భాగంగా జడ్పిటిసి నాగం కుమార్ ఎల్లమ్మ తల్లి గడవేసి నృత్యం చేశారు. బుధవారం రేణుక ఎల్లమ్మ బోనాల పండుగ కార్యక్రమంలో భాగంగా జడ్పిటిసి బోనాల పండుగ వేడుకల్లో పాల్గొని తల్లి గడవేశారు.




## ఆర్మీలో ఉద్యోగం సాధించిన అభ్యర్థులను సన్మానించిన జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్జీ 2 ఏరియాలో శిక్షణ పొంది ఆర్మీ అగ్నివీర్‌లో ఉద్యోగాలు సాధించిన ముగ్గురు అభ్యర్థులను బుధవారం జిఎం ఛాంబర్‌లో జిఎం ఎ.మనోహన్ ఘనంగా సన్మానించారు. అనంతరం మ ఆట్లాడుతూ సింగరేణి సంస్థ పరిసర ప్రభావిత గ్రాఆల అభివృద్ధి కోసం, నిరుద్యోగ యువతకు ఎనో న్ ఉద్యోగాలకై శిక్షణ ఇలా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. మన ఏరియా నుంచి ఆర్మీలో ఉద్యోగాలు సాధిండం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. దేశ సేవ చేసే అవకాశం లభించడం ఎంతో అభినందనీయమని, క్రమశిక్షణతో ఆర్మీలో పని చేసి సింగరేణికి, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, శిక్షకులు బి.దేవారెడ్డి, హనీఫ్, సిఇఆర్ క్లబ్ సెక్రటరీ హమీద్ తదితరులున్నారు.

## ఫిబ్రవరి 16న మహిళా జిల్లా స్థాయి చదరంగం క్రీడా పోటీల నిర్వహణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఫిబ్రవరి 16న పెద్దపల్లి జిల్లాలో మహిళల కోసం జిల్లా స్థాయి చదరంగం క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని జిల్లా యువజన క్రీడల అధికారి వై.తిరుపతి రావు ఒక ప్రకటనలో తెలిపారు. సిఎం కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎస్ఎటిఎస్ తెలంగాణ క్రీడ ప్రాధికార సంస్థ ఆదేశానుసారం ఫిబ్రవరి 16న పెద్దపల్లి జిల్లా మహిళలకు అమర్ చంద్ కల్యాణ మండపంలో జిల్లా స్థాయి చదరంగపు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని, పోటీల్లో పాల్గొనే క్రీడాకారిణులు తమ పేర్లను 9515342207 నెంబర్ నమోదు చేసుకోవ ఆలని తెలిపారు. ఫిబ్రవరి 16న నిర్వహించే పోటీలలో గెలుపొందిన వారికి ఫిబ్రవరి 17న హైదరాబాద్‌లోని ఎల్‌బిస్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పెద్దపల్లి జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## సద్గురు శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని లంబాడి తండా గ్రామంలో సద్గురు శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. లంబాడి తండవాసులు ఈ జయంతి వేడుకలను సాంప్రదాయక పద్ధతులలో వారు జరుపుకున్నారు. జయంతివేడుకలకు ఎంపిపి కునారపు రేణుకా దేవి, తహశీల్దార్ కె. రమేష్, ఎంపిడివో జి. సత్తయ్య పర్యవేక్షణకులు శ్రీధర్‌లను ఆహ్వానించిన గ్రామ సర్పంచ్ గుగులోతు లక్ష్మి, వస్త్రం నాయక్, ఉప సర్పంచ్ గుగులోతు నిమ్మ నాయక్, హర్ష నాయక్ దేవీలాల్, భూక్య సేవి ఈ సందర్భంగా సద్గురు శ్రీ సేవాలాల్ మహారాజ్ కు పూలదండలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# గతంలో కేటాయించిన విధంగా డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలి

**- అర్హులైన వారికి మిగిలిన ఇండ్లు ఇవ్వాలి**
**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**
**- 10వ రోజు 33, 34వ డివిజన్లలో సక్సెస్ అయిన కాంగ్రెస్ యాత్ర**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నియోజక వర్గంలో 2016లో అప్పటి ప్రజాప్రతినిధులు కేటాయించిన విధంగానే డబుల్ బెడ్ రూం ఇండ్లను కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ డిమాండ్ చేశారు. భావిభారత ప్రధాని రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో ఎఐసిసి ఆదేశాల మేరకు తెలంగాణ వ్యాప్తంగా టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రలో భాగంగా రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 34, 33వ డివిజన్ అధ్యక్షులు ఎర్ర మధు, దొంతుల లింగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొని, గడపగడపలోని ప్రతీ ఒక్కరిని అప్యాయంగా పలకరిస్తూ వారితో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజిల్, గ్యాస్, సిలిండర్ ధరలను పెంచి వాటిపై ఆదనంగా జిఎస్‌టి పన్నులు విధిస్తూ, చిన్న, మధ్య తరగతి వ్యాపారుల బతుకులు చిన్నాభిన్నం చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గ్యాస్ సిలిండర్‌ను కేవలం 500 రూపాయలకే అందించడంతోపాటు, సొంత జాగా ఉన్న నిరుపేదలకు ఇల్లు కట్టుకోవడానికి 5లక్షల రూపాయలు అందిస్తామని తెలిపారు. ఈ వ్యవహారమంతా జరుగుతుందని గోదావరిఖని అంతా కోడై కూస్తుందని, ఇప్పటికైనా ఇలాంటి అవినీతి పనులు మానుకొని ప్రజలకు ఉపయోగ పడే పనులు చేయాలని ఎమ్మెల్యేకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జోడో యాత్ర చైర్మన్ ఎండి.ముస్తాఫా, సీనియర్ నాయకులు బొంతల లచ్చన్న, నాయిని ఓదెలు, కొప్పుల శంకర్, పాతపల్లి రవి, చుక్కల శ్రీనివాస్, గట్ల రమేష్, తాళ్లపల్లి యుగేంధర్, పంజా శ్రీనివాస్, కెంగర్ల కుమార్, మారుపాక శంకర్, రత్న కొమురయ్య, అరికిల్ల నరసయ్య, అడిచర్ల శ్రీనివాస్, ఆషాడం తిరుపతి, పాతపల్లి క్రిష్ణ , దూళికట్ట సతీష్, కౌటం సతీష్, కనుకుంట్ల అశోక్, యాద వెంకట రమణ, కుంట సది, నంది వెంకటేష్, కల్వల రంజీత్, మాదరవేన కిరణ్, కొత్తపల్లి రాజు, కొక్కిరాల శ్రీనివాస్, గాదం శాంతి, అష్రఫ్, అడప క్రిష్ణ, జడల శ్రీనివాస్ తదితరులున్నారు.

## రామగుండం సిపిని కలిసిన బెల్లంపల్లి నూతన ఎసిపి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీని బెల్లంపల్లి ఎసిపిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పి.సదయ్య బుధవారం కమీషనరేట్‌లోని ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి మొక్క అందజేశారు. అధికారులను సమన్వయ పరుస్తూ ప్రజలతో మంచి సత్సబంధాలు కలిగి, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలతో మమేకమై వారి మన్ననలు పొందే విధంగా పని చేయాలని సిపి ఎసిపికి సూచించారు.

## రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్‌ను కలిసిన మార్కెట్ కమిటీ డైరెక్టర్

ముత్తారం, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబ్రాదిని హైదరాబాద్‌లోని కార్యాలయంలో టిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బేధ సంపత్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడిగా దుబాసి శ్రీనివాస్

ముత్తారం, ప్రభాతవార్త.



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడిగా దుబాసి శ్రీనివాస్ నియామకం అయ్యారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు గుండేటి అయిలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, మంథని మండల అధ్యక్షులు గోకుల రాజిరెడ్డిలు ముత్తారం మండల అధ్యక్షుడిగా దుబాసి శ్రీనివాస్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తనను నియమించినందుకు ఈ సందర్భంగా వారికి దుబాసి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. మార్చి 12న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగబోయే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు కోసం రాష్ట్ర ఉద్యమకారులను ఏకం చేయడంలో భాగంగా నియామకాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఉద్యమకారుల హక్కుల అమలు కోసం తన సాయశక్తుల కృషి చేస్తానని ఫోరం మండల అధ్యక్షుడిగా నియమితులైన దుబాసి శ్రీనివాస్ పేర్కొన్నారు.

## వైద్యాధికారులకు శిక్షణ కార్యక్రమం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.




పిల్లలకు మానసిక ఒత్తిడిని తగ్గించడంపై వైద్య అధికారులకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ పురుషోత్తం, పిఓ ఎన్‌టిఇపి డాక్టర్ సుధాకర్, మానసిక వైద్య నిపుణురాలు డాక్టర్ సాధ్వీ మైథిలి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లాలో పని చేస్తున్న వైద్య అధికారులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ల పట్టివేత

పాలకుర్తి, ప్రభాతవార్త.



మండలం లోని బసంత నగర్ ఎయిర్ పోర్టు వద్ద అక్రమంగా మట్టి తరలిస్తున్న పలు టిప్పర్లను ఎస్ఐ శ్రీనివాస్ బుధవారం తెల్లవారు జామున పట్టుకున్నారు. గత 15, 20 రోజుల నుంచి పెద్దపల్లి శివారు లోని సర్వే నెంబర్ 302లో ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా ఎర్ర మట్టి తరలింపు జోరుగా సాగుతుంది. ఈ వ్యవహారంపై గ్రామస్థులు కొంత మంది పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆయన బుధవారం తెల్లవారుజామున మట్టి తరలింపునకు పాల్పడుతున్న రెండు టిప్పర్లను అడ్డుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎలాంటి మైనింగ్ అనుమతులు లేకుండా ఈ ఎర్ర మట్టి తరలింపునకు కొంత మంది ఇష్టారాజ్యంగా సాగిస్తున్నారు. స్థానికంగా గుట్టు చప్పుడు కాకుండా రాత్రి వేళల్లో ఈ మట్టి తరలింపునకు పాల్పడుతున్నారు. గత వారం రోజుల క్రితం రెవెన్యూ అధికారులు అడ్డుకున్నప్పటికీ ఈ తరలింపునకు బ్రేక్‌లు పడలేదు. అయినప్పటికీ తరలింపు యథావిధిగా సాగుతుంది. అయితే మట్టి తరలింపునకు పాల్పడుతున్న ట్రాక్టర్లు, టిప్పర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించడంతో ఈ అక్రమ దందాకు పాల్పడుతున్న వారు పోలీసులపై రాజకీయ ఒత్తిడి తీసుకు వచ్చారు. దీంతో ఎస్ఐ కేసు నమోదు చేసేందుకు తర్జన భర్జనలో ఉన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ లక్ష రూపాయలు పోగు చేసుకుంటున్న వారు చేస్తున్న తప్పుడు పనికి తోడు రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నించడం పలు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఈ అక్రమ దారులపై కేసులు నమోదు కాకుండా రాజకీయ ఒత్తిడి తీసుకు రావడం పట్ల పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.

# అందవెల్లి వంతెన మరమ్మతు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ మండలంలోని అందవెల్లి వంతెన మరమ్మతుల పనులను సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బుధవారం పరిశీలించారు. వంతెన మరమ్మతు పనులు త్వరగా పూర్తియ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వర్షాకాలంలో కురిసిన భారీ వర్షానికి వంతెనలోని మూడు పిల్లర్లు కుంగిపోయి కూలడంతో రవాణా కోసం ఇబ్బందులు లేకుండా ఉండేందుకు తాత్కాలిక వంతెన ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వంతెన విషయమై ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లగా వంతెన మరమ్మతు పనులు వెంటనే ప్రారంభించి త్వరగా పనులు పూర్తి చేసి రవాణా పునరుద్ధరించాలని సీఎం కేసీఆర్ అధికారులను



ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

## జాతర ఏర్పాట్లను పర్యవేక్షించిన డీఎస్పీ

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న ఆలయంలో ఈనెల 18న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మూడు రోజుల పాటు జరిగే జాతర ఏర్పాట్లను బుధవారం కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్, కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా భక్తుల దర్శనానికి క్యూలైన్ల ఏర్పాట్లు, దుకాణాల ఏర్పాట్లు, బందోబస్తు ఏర్పాట్లు, పార్కింగ్ స్థల ఏర్పాట్లను పరిశీలించారు. వారి వెంట ఆలయ కార్యనిర్వహణ అధికారి గర్రపెల్లి వేణుగోపాల్ గుప్తా, ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్ ఇందారపు రాజేశ్వర్‌రావు, ఈస్‌గాం ఎస్ఐ జగదీష్, పోలీసు సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## శివరాత్రికి ముస్తాబైన శివాలయం

వాంకిడి,ప్రభాతవార్త :



వాంకిడి మండల కేంద్రంలోని చికిలి నదిపై వెలిసిన శివకేవ ఆలయం వివిధ రంగులతో తీర్చి దిద్ది శోభయానంగా ముస్తాబైంది. శివరాత్రి రోజున జరగ బోయే జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ గాదె ప్రవీణ్‌కుమార్ తెలి పారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం నుండి కాకుండా సరిహద్దున గల మహారాష్ట్ర నుండి కూడా భక్తులు స్వామివారిని దర్శించుకుంటారని, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాటున పూర్తిచేశామని ఆలయ కమిటి చైర్మన్ తెలియజేశారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో స్వామివారి రథోత్సవం, బిల్వాష్టకం, కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు.

## మండలంలో 2.5 కోట్లతో అభివృద్ధి పనులు

కౌటాల,ప్రభాతవార్త :

కౌటాల మండల వ్యాప్తంగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సహకారంతో పలు గ్రామాల్లో 2.5 కోట్లతో సీసీ రోడ్ల పనులు ప్రారంభించినట్లు ఎంపీపీ బసర్కర్ విశ్వనాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో పాటు పలు గ్రామాల్లో సీసీరోడ్ల పనులు వేగవంతంగా సాగుతున్నట్లు ఆయన తెలిపారు. మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే ఎల్లవేళలా కృషి చేస్తున్నారన్నారు. అంతేకాకుండా సదాశివపేట నుండి ధనురేటి వరకు కోటి రూపాయలతో బీటీ రోడ్డు పనులు ప్రారంభించినట్లు త్వరలోనే కౌటాల నుండి తుమ్మిడిహెట్టి కౌటాల–బీకంగూడ రోడ్డు పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఎంపీడీఓ నసురుల్లా ఖాన్ ఉన్నారు.

## పాత పాఠశాల సామాగ్రికి రూ.20వేల ఆదాయం

పెంచికల్‌పేట్,ప్రభాతవార్త :

పెంచికల్ పేట్ మండలంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటి ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో వాడనటువంటి పెంకు భవనం తొలగించుట కొరకు వేలం పాట నిర్వహించడం జరిగింది. వేలంలో ఎల్లూరి శంకర్ పెంచికల్‌పేట్, గురజాల రాములు దహెగాం వేలంలో పాల్గొని పాఠశాల భవనం పూర్తిగా తొలగించి వాటి కర్రను తీసుకొని పోవుటకు వేలంలో 20 వేల రూపాయలకు గురజాల రాములు దహెగాం పాటపాడి దక్కించుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ పోషన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భానుప్రకాష్, మండల ఎంపిడిఓ గంగాసింగ్, గ్రామ పెద్దలు చప్పిడి కొండయ్య, రాజమౌళి, కట్ల శంకర్, ఉపాధ్యాయులు యాదగిరి, శ్రీధర్, నగేష్, పాల్గొన్నారు.

## పదోన్నతి బాధ్యతను మరింత పెంచుతుంది

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



పదోన్నతి బాధ్యతను మరింత పెంచుతుందని ప్రభుత్వం అధికారులకు బదిలీలలిటి సహజమని ఆసిఫాబాద్ రేంజ్ అధికారి అప్పలకొండ అన్నారు. బుధవారం ఆసిఫాబాద్ రేంజ్ పరిధిలో ఫారెస్టు బీట్ అధికారులుగా విధులు నిర్వహించిన పదోన్నతిపై ములుగు జిల్లాకు బదిలీ అయి వెళ్తున్న శంకర్, యాదవరావు, ఇంతియాజ్ హుస్సేన్‌లను తన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులలో పదోన్నతి బాధ్యతను మరింత పెంచుతుందన్నారు. అటవీ బీట్ అధికారులుగా చేసిన సేవలు ఎంతో గొప్పగా కొనసాగాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. రేంజ్ నుండి ముగ్గురికి అటవీ సెక్షన్ అధికారులుగా పదోన్నతి రావడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారులు యోగేష్, ప్రవీణ్‌కుమార్, సరోజారాణి, సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శివరాత్రికి ముస్తాబవుతున్న ముసలమ్మ శివాలయం

చింతలమానేపల్లి,ప్రభాతవార్త :



మండలంలోని కర్జెల్లి గ్రామ సమీపంలో గల అటవీ ప్రాంతంలో ఉన్న ముసలమ్మ కుట్టపై ఉన్న శివాలయం శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతోంది. మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు జాతర కార్యక్రమాలు నిర్వహిస్తారు. శివరాత్రి సందర్భంగా మండల ప్రజలే కాకుండా బెజ్జూర్, కౌటాల, తదితర మండలాల ప్రజలతో పాటు సమీపంలో ఉన్న మహారాష్ట్రం నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 18న భాగవంత, 19న రాత్రి మహారాష్ట్ర బృందంచే డాన్స్ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆలయ కమిటీ అధ్యక్షుడు చౌదరి నారాయణ తెలిపారు. ఆలయాన్ని హంగులతో ముస్తాబు చేస్తున్నారు.

## నజ్రూల్‌నగర్‌లో పర్యటించి ఎమ్మెల్యే, కలెక్టర్

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంలోని నజ్రూల్‌నగర్ గ్రామంలో బుధవారం సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవ్‌రావు, జిల్లా అదనపు కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయిలు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గల్లీ గల్లీలో పర్యటించి రూ. 57 లక్షల రూపాయలతో నాలుగు అంతర్గత సీసీ రోడ్లకు భూమిపూజ చేశారు. అంతకు ముందు గ్రామానికి వచ్చిన కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్‌లకు ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీవైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, ఎంపీపీ చీపిరిశెట్టి శంకర్, జిల్లా కోఆప్షన్ సభ్యులు సిద్దిక్, మండల ఎంపిటిసిలు, సర్పంచులు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన మంచిర్యాల డీసీపీ

బెల్లంపల్లి, ప్రభాతవార్త



రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ తాళ్ళ గురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలో మహాశివరాత్రి సందర్భంగా జరిగే బుగ్గ రాజరాజేశ్వర స్వామి జాతరకు సంబంధించి ఏర్పాట్లను మంచిర్యాల డీసీపీ కేకన్ సుధీర్ రాంనాథ తాళ్ళగురిజాల ఎస్ఐ రాజశేఖర్‌తో కలిసి వెళ్లి టెంపుల్ పరిసరాలు క్యూలైన్స్ కోసం ఏర్పాటు చేసిన బారికేడ్స్, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ఏలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా రోడ్డు మరమ్మతులు చేయించాలని, జాతర సమయంలో ట్రాఫిక్ సమస్య రాకుండా జాతరకు వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవుడి దర్శనం చేసుకుని వారు క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకునే విధంగా అన్ని ఏర్పాటు చేయాలని పార్కింగ్ ప్రదేశాలను సందర్శించారు. తదుపరి తాళ్ళగురిజాల ఎస్ఐ రాజశేఖర్‌కు ఆలయ కమిటీ వారికి డీసీపీ సూచించడం జరిగింది.

## అంగరంగ వైభవంగా కబడ్డీ పోటీలు ప్రారంభం

కెరమెరి,ప్రభాతవార్త :

కెరమెరి మండలంలోని పార్ద గ్రామ పంచాయతీ పార్ద గ్రామంలో కుమ్రం భీం యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను ఎంపీపీ పెందూర్ మోతీరాం, జడ్పీటీసి పెద్మాకి దృపాతబాయి, వైఎస్ ఎంపిపి అబ్దుల్ కలాం ప్రారంభించారు. అనంతరం క్రీడా కారులతో కరచాలం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం, కలుగుతుందని అన్నారు. అదే విధంగా క్రీడా రంగంతో పాటు చదువులో కూడా రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు తొడసం జగన్నాథ్, తలండి భీంరావు, సర్పంచ్ ఫోరమ్ మండల అధ్యక్షులు కుంరం నాణేశ్వర్, ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మడావి భరత్ భూషన్, ధనోరా ఉప సర్పంచ్ రిజవాన్, గ్రామస్థులు , గ్రామ యువజన సంఘం నాయకులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకు భూమిపూజ

సిర్పూర్(టి),ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని బెంగాలీక్యాంప్‌కు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సహకారంతో రూ. 40 లక్షల ఉపాధిహామీ నిధులతో చేపట్టిన సీసీరోడ్డుకు బుధవారం టెంకాయ కొట్టి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ మండల కోఆప్షన్ మెంబర్ కిజర్ హుస్సేన్, ఉప సర్పంచ్ తోట మహేష్, ప్రకాష్, ఇఫాత్ హుస్సేన్, నాయకులు రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి ప్రత్యేక బస్సులు

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

మహావివరాత్రి పురస్కరించుకొని ఆసిఫాబాద్ డిపో నుండి పలు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. వాంకిడి జాతరకు ఆసిఫాబాద్ నుండి 04 బస్సులు, కాగజ్‌నగర్ నుండి ఈస్‌గాం 4 బస్సులు, బెల్లంపల్లి నుండి బుగ్గకు 14 బస్సులు, ఆసిఫాబాద్ నుండి నంబాలకు 4 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. ఆసిఫాబాద్ నుండి వాంకిడికు బస్సు చార్జీ పెద్దలకు రూ. 40 రూపాయలు, పిల్లలకు రూ. 20 రూపాయలు, కాగజ్‌నగర్ నుండి ఈస్‌గాంకు బస్సు చార్జీ పెద్దలకు రూ. 20, పిల్లలకు రూ. 10 రూపాయలు, బెల్లంపల్లి నుండి బుగ్గకు బస్సు చార్జి పెద్దలకు రూ. 30, పిల్లలకు రూ. 20 రూపాయలు, ఆసిఫాబాద్ నుండి నంబాలకు బస్సు చార్జి పెద్దలకు రూ. 70, పిల్లలకు రూ. 40, రెబ్బె నుండి నంబాలకు బస్సు చార్జీ పెద్దలకు రూ. 30, పిల్లలకు రూ.20 రూపాయలు ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## క్రీడలను నిత్య జీవితంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలు

**-మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్**

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



క్రీడలను నిత్య జీవితంలో భాగం చేసుకుంటే అనేక ప్రయో జనాలున్నాయని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. మావల మండల పరిధిలోని వాఘాపూర్ గ్రామంలో జోగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను బుధవారం ఆయన ప్రారంభించారు. ముందుగా రిబ్బన్ కట్ చేసిన అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. అదేవిధంగా క్రీడాకరులతో కలిసి సరదగా బ్యాటింగ్, బౌలింగ్ చేస్తూ అక్కడనున్న వారిని ఉత్సాహపర్చారు. స్థానికులు ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జయలక్ష్మి రాజు, జడ్పీటీసీ నల్ల వనిత రాజేశ్వర్, సర్పంచ్ నారాయణ, మాజీ ఎంపీపీ చందాల ఈశ్వరి రాజన్న, ఎన్నారై నరోత్తంరెడ్డి, సురేందర్‌రెడ్డి, పోతారెడ్డి, బాపురావు, అశోక్ పండ్ల శ్రీను పాల్గొన్నారు.

## హమారా ప్రసాద్‌పై పీడీ యాక్ట్ నమోదు చేయాలి

**- దళిత సంఘాల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం**

*బోథ్, ప్రభాతవార్త:*

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై అనుచిత పదప్రయోగం చేసిన హమార ప్రసాద్‌పై పీడీ యాక్ట్ నమోదు చేసి శిక్షించాలని బోథ్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అన్నారు. బుధవారం బోథ్ బస్టాండ్ ఎదుట హమారా ప్రసాద్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన గ్రంథం భారత రాజ్యాంగమని హిందూ అతివాద శక్తులను సమాజంపైకి విసురుతుందని దీన్ని అంబేద్కర్ వాదులు అందరూ వ్యతిరేకించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కంది ప్రవీణ్‌కుమార్, బత్తుల రమేశ్, పసుల చంటి, అడ్లూరి మహిపాల్, సీపీఐ నాయకులు షేక్ షాకీర్, ప్రభాకర్, రామకృష్ణ, ముత్యం, రాంచందర్, నందయ్య, దశరథ్, నవీణ్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

*తాంసి, ప్రభాతవార్త:*



మండలంలోని వామ న్‌నగర్‌కు చెందిన మెస్రం శ్రీ నివాస్ మంగళవారం ఉరేసు కొని ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. ఈవిషయం తెలుసుకన్న టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు వన్నెల అశోక్ బా ధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు, రాజవళి, హర్షద్, భూమన్న, స్వామి, ప్రకాష్ పాల్గొన్నారు.

## విలేకరులపై దురుసుగా ప్రవర్తించిన మాజీ సర్పంచ్‌పై కేసు నమోదు

*నేరడిగొండ, ప్రభాతవార్త:*



వార్త సేకరణలో భాగంగా మండలంలోని బుద్దికొండ గ్రామానికి వెళ్లిన విలేకరులపై అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నారాయణ అనే వ్యక్తి విలేకరులపై దురుసుగా ప్రవర్తించాడు. ప్రెస్‌క్లబ్ నేరడిగొండ ఆధ్వర్యంలో ఆయనపై స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ అనంతరం కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాయన్న బుధవారం విలేకరులకు తెలిపారు.

## ప్రశాంతంగా పోలీసు కానిస్టేబుల్,ఎస్సై దేహదారుఢ్య పరీక్షలు

**- జిల్లా ఎస్పీ డి. ఉదయ్‌కుమార్‌రెడ్డి**

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



రెండవ విడత పోలీసు కానిస్టేబుల్, ఎస్సై శారీరక దేహదారుఢ్య పరీక్షలు ఆదిలాబాద్ జిల్లాలో జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి పర్యవేక్షణలో కొనసాగాయి. మొదటి రోజు 800 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 685 అభ్యర్థులు హాజరై 115 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. హాజరైన అభ్యర్థులలో 218 మంది అభ్యర్థులు అన్ని పరీక్షలలో ఉత్తీర్ణత పొంది తుది రాత పరీక్షకు అర్హత సాధించారు. రెండో విడతలో ఉత్సాహంగా ఉన్న అభ్యర్థులు ఉదయం 4గంటల నుంచి పరేడ్ మైదానాన్ని చేరుకొని నిదానంగా సర్టిఫికెట్ వెరిఫికేషన్, బయోమెట్రిక్, రిస్ట్ బ్యాండ్, ఆర్ఎఫ్ఐడీ, 1600 మీటర్ల పరుగు పూర్తి చేసుకొని ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులకు ఎత్తు, లాంగ్ జంప్, షార్ట్ పుట్ అంశాలలో పాల్గొంటారు. ఈ వెంట్స్‌ల వద్ద నిరంతరమైన సీసీటీవీ కెమెరాలతో నిఘాను ఏర్పాటు చేశామని, అభ్యర్థులు నిస్సందేహంగా తమ పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎన్ శ్రీనివాస్‌రావు , బి. రాములు నాయక్, ఆర్. వెంకటేశ్వర్లు, పోలీసు కార్యాలయం పరిపాలన అధికారి యూనుస్ అలీ, డీఎస్పీలు వి. ఉమేందర్, సీహెచ్ నాగేందర్, ఉమామహేశ్వర్‌రావు, పోతారం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడులు చేస్తే సహించేది లేదు

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



గత రెండు రోజుల కిందట బోథ్ నియోజక వర్గంలోని ఇచ్చోడ మండలంలో అక్రమ వెంచర్లు వేస్తున్నారని ఒక ముఠాపై నిజాయితీగా అక్రమాలు జరుగుతున్నాయని ఒక పత్రికలో రావడంపై ఇచ్చోడ ఎంపీపీ ప్రీతం రెడ్డి వారి సన్నిహితుడు హోంగార్డు విజయ్‌లు వాస్తవ నేస్తం ఎడిటర్ పై ఖమర్, లక్ష్మణ్‌లపై దాడి చేసి బెదిరించడం అన్యాయమని తలమడుగు మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు అశోక్ అన్నారు. వాస్తవ కథనాలు రాసిన విలేకరులపై ఇలా దాడులు చేస్తే మామూలు ప్రజలపై ఇంకెలా చేస్తారో అని భయాందోళనకు గురి చేస్తున్న వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, హోంగార్డును సస్పెండ్ చేసినట్లే ఎంపీపీని పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో విలేకరులు అశోక్, అడెల్లు, రవికాంత్, శ్రీనివాస్, చిన్నన్న, తిరుపతి, నరేష్, నగేష్,సుదర్శన్, అరవింద్ పాల్గొన్నారు.

## బ్లూ బీమ్ యూత్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



అమరులైన జవాన్లను ఎప్పటికీ మర్చిపోలేము వారి త్యాగ ఫలితం చిరస్మణీయమని బ్లూ బీమ్ యూత్ అధ్యక్షులు జి. ప్రేమేందర్ అన్నారు. పూల్వామా దాడిలో అమరులైన అమవీరులను స్మరిం చుకుంటూ తలమడుగు మండల కేంద్రంలో జవాన్ల నినాదాలతో ర్యాలీ కార్యక్రమాన్ని బ్లూ బీమ్ యూత్ ఆధ్వర్యంలో చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ గంగన్న, బ్లూ బీమ్ యూత్ సభ్యులు ప్రేమేందర్, రామన్న, రూపేష్, అరవింద్, అజయ్, శివమణి, సందీప్, రాజు, హరికాంత్, గ్రామస్తులు నిఖిల్‌రెడ్డి, అఖిల్‌రావు, విజయ్, ఆదిత్య ప్రేమ్, ప్రభాస్ పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త



## పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

*మంచిర్యాల, ప్రభాతవార్త*




సిపిఎం మంచిర్యాల జిల్లా కమిటీ సమావేశం గుమాస ప్రకాష్ అధ్యక్షతన బుధవారం రోజు మంచిర్యాల కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లాలో పేదలు, రైతులు, కార్మికులు ఇతర ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలపైన చర్చించి భవిష్యత్తు కార్యక్రమాలు రూపొందించుకోవడం జరిగిందని, గత లనేక సంవత్సరాలుగా మంచిర్యాల జిల్లా పేదలు ఇల్లు లేక నానా అవస్థలు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని వాగ్ధానాం చేయడంతో ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారు. జిల్లాలో మంచిర్యాల మందమర్రి, క్యాతన్ పల్లి ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూం ఇండ్లు పూర్తయి ఉన్నాయి ఈ ఇండ్లను పేదలకు పంచాలని అదేవిధంగా మిగిలిన పేదలకు ఇంటి స్థలం, ఇల్లు నిర్మించుకోవడం కోసం ఐదు లక్షల రూపాయల సహాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎంగా కోరుతున్నాం. అదేవిధంగా ఆరుగాలం కష్టపడి పంటలు పండించిన రైతులు తమ చేతికి పత్తి వచ్చి ఉన్నప్పటికి మార్కెట్లో సరైన ధర లేకపోవడం మూలంగా అమ్ముకోలేకపోతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జోక్యం చేసుకోని పత్తికి క్వింటాలుకు ధర రూ.12 వెలివ్వాలని ప్రభుత్వాలను కోరుతున్నామని, ఇప్పటికే రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు. వెంటనే జోక్యం చేసుకోని రైతు సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాం, ఈ సమావేశంలో సంకే రవి జిల్లా కార్యదర్శి గుమాసా ప్రకాష్, దాసరి రాజేశ్వరి, ఏర్మ పున్నం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుంపల రంజిత్ కుమార్, గుమాస అశోక్, బొమెంకి చందు, దాగం రాజారాం జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై బీఎస్పీ పోరాటం

*తాంసి, ప్రభాతవార్త:*



రైతు సమస్యలపై బీఎస్పీ పోరాటం చేప ట్టింది. మండలంలోని గిరి గామ రైతులు 2021 ఆగస్టు 31న ట్రాన్స్‌ఫార్మర్ కోసం రుసుము చెల్లించి రెండు సంవత్సరాలు గడు స్తున్నా స్టోర్ రూమ్ నుంచి ట్రాన్స్‌ఫార్మర్ దొంగలిం చబడిందని విద్యుత్ అధికా రులు కాలయాపన చేస్తున్నారు. వ్యవసాయదారులను ముప్పు తిప్పలు పెడుతున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకునే పరిస్థితిలో లేరు. రైతులు నిస్సహాయ పరిస్థితిలో ఉండడంతో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గడుగు మహేందర్ స్పందించి జిల్లా విద్యుత్ అధికారి ఎస్ఈ సంపత్ కుమార్, దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రం ఇచ్చి రైతుల సమస్యలను త్వరతగతిన పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీకాంత్, బోథ్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు సృజన్ పాటిల్, గిరిగామ్ రైతులు పర్ధాన్, దేవిదాస్, వినోద్, ఆనంద్ పాల్గొన్నారు.

## గుండెపోటుతో బేల ఎంపీడీఓ మృతి

*బేల, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న భగత్ రవీందర్ ఆదిలాబాద్‌లోని రవీంద్రనగర్‌లో నివాసం ఉంటున్నారు. బుధ వారం తెల్లవారుజామున ఆయనకు గుండెపోటు రావడంతో కుటుంబీకులు రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఆయనకు పరీక్షలు జరిపి, అప్పటికే మరణించినట్లు నిర్ధారించారు. ఈవిషయం తెలుసుకున్న మండల ప్రజలు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన అంతిమయాత్రలో పెద్ద ఎత్తున ప్రజలు, ప్రజాప్రతినిధులు హాజరై కన్నీటి వీడ్కోలు పలికారు.

# విద్య యొక్క విలువ, ఆవశ్యకత తెలుకొని చదువుకోవాలి

**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

మంచిర్యాల, ప్రభాతవార్త

విద్య యొక్క విలువ, ఆవశ్యకత తెలుసుకొని ప్రతి ఒక్కరు చదువుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా వయోజన విద్యాశాఖ, లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల, సఖి సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆండాలమ్మకాలని, రంగపేటలలో ఏర్పాటు చేసిన అక్షర కేంద్రాలతో పాటు ఆండాలమ్మకాలనీలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విద్య యొక్క విలువ, ఆవశ్యకత తెలుసుకొని చదువు కోవాలని, అక్షరాస్యతతో అన్ని రంగాలలో అభివృద్ధి సాధించవచ్చని తెలిపారు. మహిళా విద్య ద్వారా కుటుంబం, ఊరు, జిల్లా, రాష్ట్ర, దేశం ఎంతో అభివృద్ధి చెందుతాయని తెలిపారు. పట్టణంలో ఏర్పాటు చేసిన అక్షర కేంద్రాల ద్వారా ఆండాలమ్మకాలని, రంగపేట ప్రాంతాలలోని 655మంది నిరక్ష రాస్యులైన వయోజనులకు చదువుకునే అవకాశం కల్పించడం జరిగిందని, వయోజన మహిళలతో అక్షరాలను దిద్దించి, అక్షరాస్యులుగా తీర్చి దిద్దేందుకు పలకలను, వీడీకాలను అందించడం జరిగిందని తెలిపారు. 100 రోజులలో 100 శాతం అక్షరాస్యత సాధించాలని తెలిపారు. మహిళలకు స్వయం ఉపాధి పొందుటకు లయన్స్ క్లబ్-మంచిర్యాల, సఖి ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి, అక్షరాస్యతతో పాటు కుట్టు శిక్షణ, అల్లికల ద్వారా స్వయం సమృద్ధి సాధించేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మంచిర్యాల జిల్లా అక్షరాస్యతలో ముందుండని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచే విధంగా వయోజన విద్యా కేంద్రాల ద్వారా ప్రయత్నించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి ఎ. పురుషోత్తం, లయన్స్ క్లబ్-మంచిర్యాల సఖి అధ్యక్షులు కొయడ పద్మ, క్లబ్ సభ్యులు రిక్కల నారాయణ రెడ్డి, ఎన్. వెంకటేశ్వర్‌రావు, చంద్రమోహన్, డి.ఆర్.పిలు, అంగన్వాడి, టీచర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

## క్రీడా మైదానాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

మంచిర్యాల, ప్రభాతవార్త



మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని పాత మంచిర్యాల మున్సిపల్ పార్కు పక్కన నూతనంగా నిర్మితమైన క్రీడా మైదానాన్ని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల్లో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలపడానికి విద్యార్థులు, యువత ముందుకు రావాలని, ఆటలతోనే మంచి ఆరోగ్యం సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, స్థానిక కౌన్సిలర్ బొలిశెట్టి సునీత, పట్టణ కౌన్సిలర్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నస్పూర్ మున్సిపాలిటీని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం

**-మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు**

నస్పూర్, ప్రభాతవార్త




నస్పూర్ మున్సిపాలిటీని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా రూ.92 లక్షల పట్టణ ప్రగతి ప్రత్యేక నిధులతో కొనుగోలు చేసిన స్వీపింగ్ మెషిన్, ల్యాడర్, వైకుంఠ రథాన్ని బుధవారం ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన 'పట్టణ ప్రగతి' కార్యక్రమంలో భాగంగా నస్పూర్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, వంగ తిరుపతి, బేర సత్యనారాయణ, మహేష్, ప్రకాష్‌రెడ్డి, అన్నపూర్ణ, లక్ష్మీ, మేకల దాసు, టీఆర్ఎస్ నాయకులు అహ్మద్, సురేందర్ రెడ్డి, ఖాసిం, విక్రం, టిబిజికెఎస్ నాయకులు, బిఆర్ఎస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నెన్నెల మండలంలో ప్రజా గోస-బిజెపి భరోసా కార్యక్రమం

బెల్లంపల్లి, ప్రభాతవార్త



నెన్నెల మండలంలోని మైలారం గ్రామంలో గొల్లపల్లి ఎంపీటీసీ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మెన హరీష్‌గౌడ్ అధ్యక్షతన ప్రజా గోస-బిజెపి భరోసా కార్నర్ మీటింగ్ ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంపీ, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ కేసిఆర్ కుటుంబ పాలన నడుస్తుందని నిరుపేదల డబుల్ బెడ్ రూం ఇల్లులు కలగానే మిగిలిపోయాయని, గిరిజనులకి పోడు పట్టాలు ఇస్తానని మాటా తప్పడమే కాకుండా గిరిజన బంధు ఇస్తానని ప్రలోభ పెడుతూ ఫామ్‌హౌస్‌లో పబ్బం గడుతున్నాడని ప్రజలు కేసిఆర్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ది చెప్పారు అన్నారు. తదుపరి యువకులని బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మునిమంద రమేష్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు రాజులాల్ యాదవ్, మండల అధ్యక్షుడు శైలందర్ బెల్లంపల్లి నియోజకవర్గ కన్వీనర్ సంతోష్, నాయకులు నెన్నెల మండల శక్తి కేంద్రం అధ్యక్షులు హేమాజి, నెన్నెల గ్రామ పంచాయతీ సర్పంచ్ తోట సుజాత, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 2వ వార్డులో కళ్లద్దాలు అందజేత

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



పురపరిధిలోని 2వ వార్డులో జరిగిన కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు నిర్వహించి కొంతమందకి ఆర్డర్ పెట్టిన కళ్లద్దాలు రావ డంతో బుధవారం తిలక్‌నగర్ అంగన్వాడి సెంటర్‌లో లబ్ది దారులకు వార్డు కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ ఆధ్వర్యంలో ఏఎంఎం పుష్ప, ఆశ కార్యకర్త వెంకటలక్ష్మీ కళ్లద్దాలను అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసిఆర్ కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్రమంతట నిర్వహించి ఎంతోమంది దృష్టిలోపాలు ఉన్నవారికి సరిచేస్తూ వారికి కళ్లద్దాలు అందజేస్తూ కంటి చూపు ప్రసాదిస్తున్నారని అన్నారు. అంగన్వాడి సెంటర్ ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న ఆహారంను లబ్దిదారులు క్రమం తప్పకుండా సెంటర్‌కి వచ్చి తీసుకోవాలని కౌన్సిలర్ సుధాకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జ్యోతి, వార్డు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సింగరేణి యూనియన్ నిర్మాత 75వ వర్ధంతి

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



ఆర్కె-1గని మీద ఏఐటియూసి యూనియన్ నిర్మాత కామ్రేడ్ దేవుడి శేషగిరిరావు 75వ వర్ధంతి కార్యక్రమం బుధవారం రోజున కార్మికుల, సోదరుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియూసి ఫిట్ కార్యదర్శి సూరమళ్ళ వినయ్ కుమార్ మాట్లాడుతూ శేషగిరి కార్మికుల కోసం అహర్నిశలు కష్టపడి అనేక హక్కులు సాధించి పెట్టి చివరికి కొందరు బ్రిటిష్ గుండాల చేతిలో హత్యకి గురి అయ్యారని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ముఖ్యంగా సింగరేణి సంస్థ ప్రభుత్వ రంగ సంస్థగా మారడానికి శేషగిరి రావు ఎంతగానో కృషి చేశారు. ఏఐటియుసి యూనియన్ స్థాపనలో ప్రముఖ పాత్ర పోషించి సింగరేణి కార్మికుల కోసం ప్రాణ త్యాగం చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ గోవిందుల రమేష్, ఏఐటియూసి కార్యకర్తలు పాల్గొన్నారు.

## 28వ రోజు చేరిన గడపగడపకు కాంగ్రెస్ పాదయాత్ర

మందమర్రి, ప్రభాతవార్త



హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా బుధవారం మందమర్రి మండలం ఆదిల్ పేట గ్రామంలో పీసీసీ మెంబర్ నూకల రమేష్ ఇంటింటికి పాదయాత్ర నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ అధికారంలో ఉన్న వృద్ధు ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేస్తూ ఇప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ విధంగా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయో వారికి తెలియజేస్తూ ఎప్పుడో కాంగ్రెస్ హయంలో మంజూరైన ఇందిరమ్మ ఇల్లు తప్ప రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక పేదవాడికి కూడా సొంత ఇంటిని కేటాయించలేదని అలాగే అర్హులైన వారికి కూడా పెన్షన్ అందడం లేదని గ్రామాల్లో నిరుద్యోగ సమస్య అధికంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానని నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## వీడాల్ ఇంజన్ ఆయిల్‌తో వాహనాల పురోగతి

బెల్లంపల్లి, ప్రభాతవార్త



వీడాల్ ఇంజన్ ఆయిల్‌ను ప్రతి ఒక్క వాహన వినియోగ దారుడు విని యోగించి వాహనాలు చెడిపోకుండా వాటిని కాపాడాలని వీడాల్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ మధిర మల్లి కార్జున్ అన్నారు. బుధ వారం బెల్లంపల్లి పట్టణం లోని కాల్ టెక్స్ తిరుమల మోటార్స్ హోండా షోరూంలో వీడాల్ డిస్ట్రిబ్యూటర్ మోర మానస మోక్షానందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బైక్, ట్రాక్టర్, ఇతర ఫోర్ వీలర్ల మెకానిక్‌లతో ఏర్పాటు చేసిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడారు. ఇంజన్ ఆయిల్ వినియోగం మెకానిక్‌లకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వాహనాల వినియోగంలో ఎన్నో రకాల ఇంజన్ ఆయిల్ ఎన్నో రకాలుగా ఉన్నాయని ఆయన తెలిపారు. వాటిలో ఎక్కువ మన్నిక గల ఇంజన్ ఆయిల్ వీడాల్ ఉందని ఈ విషయాన్ని వినియోగదారులకు చెప్పాలని ఆయన పేర్కొన్నారు. ఇంజన్ ఎక్కువ కాలం చెడిపోకుండా ఉండాలంటే వీడాల్ ఆయిల్‌ను ప్రతి ఒక్క వాహనదారుడు వాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వాహనల మెకానిక్‌లు పాల్గొన్నారు.

# కంటివెలుగును సందర్శించిన రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



రాష్ట్ర కుటుంబ, ఆరోగ్యసంక్షేమ శాఖ కమీషనర్ శ్వేతా మహంతి బుధవారం రోజు జిల్లాలో జరుగుతున్న కంటి వెలుగు కార్య క్రమాన్ని పరిశీలించి ఇతర ఆసుపత్రులను బస్తీ దవాఖానా మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. నిర్మల్ పట్టణంలోని బ్రహ్మపురిలో జరుగుతున్న కంటి వెలుగు శిభిరాన్ని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. కంటి పరీక్షల కోసం వచ్చిన వారితో మాట్లాడారు. ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ వచ్చిన వెంటనే లబ్ధిదారులకు అందించాలన్నారు. అనంతరం దిలావర్‌పూర్‌లో జరుగుతున్న కంటి వెలుగు శిభిరాన్ని సందర్శించారు. మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి శిశువులకు, తల్లులకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. మరింతమెరుగైన నాణ్యమైన సేవలను అందించాలని అక్కడి సిబ్బందికి ఆదే శాలు జారీచేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలు పెంచాలన్నారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు. తర్వాత జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల నుంచి వచ్చిన జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. గర్భవతులకు, రక్తహీనతతో బాధపడుతున్న వారికి సకాలంలో సేవలు అందించాలని, రక్త పరీక్షల లక్ష్యానికి అను గుణంగా నమూనాలు సేకరించి టీ డయా గ్నోస్టిక్స్ హబ్‌కు పంపాలని కోరారు. జిల్లాలోని ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్య క్రమంలో జాయింట్ డైరెక్టర్ సి.హెచ్ఐ సుధీర్, జాయింట్ డైరెక్టర్ ఎంహెచ్ఎన్ పద్మజ, ఆదిలాబాద్,నిర్మల్ జిల్లాల వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, డాక్టర్ ధన్‌రాజ్, డా.సురేంధర్, డిఆర్‌డివో విజయలక్ష్మి, జిల్లా కార్యనిర్వహణ అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీలో ఫిష్‌పాండ్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి , ప్రభాతవార్త :

నచ్చన్ ఎల్లాపూర్‌లో ఉపాధిహామీ పథకంలో నిర్మిస్తున్న ఫిష్‌పాండ్ పనులను బుధవారం రోజు జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి బైక్‌మీద ప్రయాణించి పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ చేపల పెంపకం మంచి లాభ దాయకమని అన్నారు. ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం చేపల పెంపకాన్ని నిర్వహిస్తున్న రైతుకు శ్రీనిధి సహకారం ద్వారా 50,000 రూపాయల ప్రోత్సాహకం చెక్కును అందించారు. అనంతరం మద్దిపడగలోని పల్లె ప్రకృతి వనాలు, పున రావాస ఇళ్ల నిర్మాణం పనులు, నర్సరీలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నర్సరీలలో మంచి మంచి మొక్కలు పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డు గంగన్న, పిడి విజయలక్ష్మి, ఎంపిడివో లింబాద్రి, ఎంపివో వెంకటేశ్వర్లు, ఏపివో జయదేవ్, టిఎలు కాంతారావు, సుభాష్, గణేష్,



కార్యదర్శి మనోజ్, ఎఫ్ఎ కమలాకర్, ఐకెపి ఏపిఎం రాజారామ్, గ్రామస్థులు కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## చౌకధరల దుకాణంలో ఆకస్మిక తనిఖీలు

సారంగాపూర్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో జిల్లా పౌరసరఫరాల అధికారిణి తనూజ బుధవారం రోజు (25 నెంబర్) చౌకధరల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చౌకధరల దుకాణాల్లో లబ్ధిదారులకు అందుతున్న సేవలు, తూకము, బయోమెట్రిక్ యంత్రాల పనితీరును పరిశీలించారు. వినియోగదారులకు అందుతున్న సేవలను ఆరాతీశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రేషన్ దుకాణాల్లో నిబంధనల ప్రకారం బయెమోట్రిక్ విధానం, ఐరిష్, మాస్టర్స్ స్టాకు సంబంధిత వివరాలను డీలర్ నారాయణరెడ్డిను అడిగి తెలుసుకున్నారు. వినియోగదారుల సేవల సూచిక బోర్డును పరిశీలించారు. ప్రజాపంపిణీ వ్యవస్థలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. డీలర్ పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమెవెంట డిటి ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బాబుసింగ్, ప్రకాష్,రమేష్‌లు ఉన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం

ముధోల్, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ప్ర భుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న వి ద్యార్థుల కోసం సాయం త్రం సమయంలో అల్పా హారం అందిస్తుంది. బుధ వారం ముధోల్ మండ లంలోని ముచ్కల్ ప్రభు త్వ ఉన్నత పాఠ శాలలో ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని మండల విద్యాధికారి జి.మైసాజీ ప్రారంభించారు. ప్రతీరోజు అల్పాహారంతో పాటు ఒక అరటిపండు సైతం అందించడం జరుగుతుందని తెలిపారు. ఒక్కో విద్యార్థికి అల్పాహారం కొరకు రూ.15 ప్రభుత్వం అందిస్తుందని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం ఏర్పాటుచేయడం పట్ల పోషకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల ఇబ్బందులకు దృష్టిలో పెట్టుకుని అల్పాహారం అందించడం అభినంద నీయమన్నారు. ఇందులో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్గురు సంత్‌సేవాలాల్ జయంతి

ముధోల్, ప్రభాతవార్త :



బాసరలోని శ్రీ నాగ భూషణ విద్యా లయం లో సద్గురు సంత్ సేవా లాల్ మహారాజ్ 284వ జయంతిని పాఠశాల ప్రాంగణంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాబురావు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సేవాలాల్ మహారాజ్ జీవితం భావితరాలకు ఆదర్శమని ఆయన చూపిన మార్గంలో ప్రతీ ఒక్కరూ నడవాలని అన్నారు. ఆయన జీవిత చరిత్ర విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సులోచన, ఉపాధ్యాయులు కిషన్, రాజేశ్వర్, రామకృష్ణ, శరత్, మహేంధర్ తదితరులు పాల్గొన్నారు.

## కాయితీ లంబాడాలను ఎస్టీ జాబితాలో కలపాలి

నేరడిగొండ,ప్రభాతవార్త:



కాయితీ లంబాడలను ఎస్టీ జాబితాలో కలపాలని ఆదిలాబాద్ జిల్లా ఎంపీ సోయం బాపురావుకు మండల బీజేపీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 10న తెలంగాణ అసెంబ్లీలో కాయితీ లంబాడలను ఎస్టీ జాబితాలో చేర్చుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయడం జరిగింది. ఈ తీర్మాణాన్ని ఆమోద ముద్ర కోసం పార్లమెంట్‌కు పంపడం జరిగింది. ఈకార్యక్రమంలో సాబ్లే సంతోష్ సింగ్, సోలంకి ప్రశాంత్; సోసయ్య, హీరాసింగ్, బాక్రే శంకర్, శ్రీను పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో గల ఎరువుల దుకాణాలను బుధవారం అంతర్ జిల్లా స్క్వాడ్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా దుకాణాల లైసెన్స్, స్టాక్ వివరాలు, బిల్ బుక్‌లతోపాటు గోదాములను తనిఖీ చేసి వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ తనిఖీల్లో అంతర్‌జిల్లా స్క్వాడ్ అధికారులతోపాటు భైంసా ఏడిఎ వీణ, నిర్మల్ మండల వ్యవసాయ అధికారి నాగరాజు, ముధోల్ మండల వ్యవసాయ అధికారులు, ఆజ్మీర భాస్కర్ నాయక్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

## శివరాత్రి సందర్భంగా ప్రత్యేక బస్సులు

### -మంచిర్యాల డిపో మేనేజర్ రవీంద్రనాథ్

మంచిర్యాల, ప్రభాతవార్త

శివరాత్రి సందర్భంగా మన మంచిర్యాల ఆర్టీసీ డిపో నుండి వేళల జాతర కాళేశ్వరంకు ఈ నెల తేదీ 17 నుండి 20 వరకు ప్రత్యేక బస్‌లు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ రవీంద్రనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక బస్‌ల టికెట్ ధరల వివరాలు మంచిర్యాల నుండి వేలాలకు పెద్దవారికి రూ.70, పిల్లలకు రూ.40, మంచిర్యాల నుండి కాళేశ్వరంకు పెద్దవారికి రూ.120, పిల్లలకు రూ.60, శ్రీరాంపూర్ నుండి వేలాలకు పెద్దవారికి రూ.60, పిల్లలకు రూ.30, చెన్నూరు నుండి వేలాలకు పెద్దవారికి రూ.70, పిల్లలకు రూ.40, చెన్నూరు నుండి కాళేశ్వరంకు పెద్దవారికి రూ.70, పిల్లలకు రూ.40 నిర్ణయించారు.

## కేంద్ర ప్రభుత్వ స్కీమ్‌లను సద్వినియోగం చేసుకోండి

ఖానాపూర్(దస్తురాబాద్), ప్రభాతవార్త :

దస్తురాబాద్ మండలంలోని గొడిసిర్యాల గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆయుష్మాన్ భారత్ కార్డుల నమోదు కార్యక్రమం సిఎస్‌సి సెంటర్ నిర్వాహకులు సింహరాజుల వెంకటరమణ చేపట్టారు. దీనికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ఒడిసె పోసవ్వ, ఉప సర్పంచ్ ఒడిసె మాణిక్యరావు, పంచాయతీ సెక్రటరీ జాడి సౌమ్య, కారోబార్ ముప్పిడి రామన్న, గొడిసిర్యాల గ్రామ ప్రజలు హాజరయ్యారు. ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా ఒక కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆరోగ్యభీమా వర్తిస్తుందని సింహరాజుల వెంకటరమణ తెలిపారు. ఆరోగ్యశ్రీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ స్కీమ్ అయిన ఆయుష్మాన్ భారత్‌లో విలీనం అయిందని, తెల్లరేషన్‌కార్డులు ఉన్న ప్రతీ ఒక్కరూ ఈకెవైసి చేసుకోవాలని, ఈకెవైసి పూర్తి చేసుకున్న వారు మాత్రమే ఈ పథకానికి అర్హులని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన పేద ప్రజలకు ఇది ఒక మంచి అవకాశమని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర సమాచారం కోసం 8096761268 నెంబరులో సంప్రదించాలని అన్నారు.

## మహాశివరాత్రికి అన్ని రకాల ఏర్పాట్లు చేయాలి

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఖానాపూర్ పట్టణంలోని ఉత్తర వాహిని పరమ పావని గో దావరి తీరాన శనివారం రోజున జరిగే మహాశివరాత్రికి అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని హిం దూ ఉత్సవ సమితి అధ్యక్షులు రాచమల్ల రాజశేఖర్, ఇతర సభ్యులు, ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేంధర్‌కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివరాత్రి సందర్భంగా వేలాది మంది భక్తులు పుణ్యస్నానాలు చేయడానికి గోదావరి నదికి వస్తుంటారు. కావున గోదావరి నది వద్ద ఉన్న 3 పుష్కర ఘాట్లతో పాటు నది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. అదేవిధంగా పిల్లల స్నానం కొరకు జల్లు స్నానం అందుబాటులో ఉంచాలని, గోదావరి నది తీరాన విద్యుత్, తాగునీరు సౌకర్యంతో పాటు ఒక వైద్య బృంధాన్ని కూడా గోదావరికి వచ్చే భక్తులకు అందుబాటులో ఉంచాలని కోరారు. గోదావరి నది వద్ద ఎలాంటి అవాంచనీయ పరిస్థితులు తలెత్తకుండా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. వీటికి మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేందర్ సానుకూలంగా స్పందించి గోదావరికి వచ్చే భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తామని అన్నారు. హిందూ ఉత్సవ సమితఇ ఆధ్యక్షులు రాచమల్ల రాజశేఖర్, వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లాడి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు బండారి కిశోర్, డిఆర్‌బిఎస్ డైరెక్టర్ కొక్కుల ప్రదీప్, కౌట మహేష్, సభ్యులు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

సారంగాపూర్, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో బుధవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో గీతా పారిశ్రామిక సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌడ సంఘం అధ్యక్షుడిగా మల్ల ప్రవీణ్ గౌడ్, క్యాషియర్‌గా ఎనుగంటి చంద్రమోహన్ గౌడ్, ఉపాధ్యక్షులుగా నిఖిల్ గౌడ్, కోశాధికారిగా రమేష్, గౌడ సంఘ సభ్యులుగా నాగభూషణం గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రాజేశ్వర్‌గౌడ్, రామ చంద్రగౌడ్, దని శ్రీనివాస్‌గౌడ్, సాయికృష్ణగౌడ్, హనుమాన్‌గౌడ్, దశాగౌడ్, లక్ష్మీనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న క్షేత్రంలో కేసీఆర్ ప్రత్యేక పూజలు





**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి సిఎం కేసీఆర్ బుధవారం 11.20 ప్రాంతంలో జేఎన్‌టియు హెలిప్యాడ్ వద్ద చేరుకుని అక్కడి నుండి ప్రత్యేక బస్ ద్వారా కొండపైకి చేరుకున్నారు. సిఎం కేసీఆర్ రాక సందర్భంగా కొండగట్టు ఆలయంలో అర్చకులు, వేద పండితులు ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయం చుట్టూ ప్రదక్షిణలు జరిపిన అనంతరం శ్రీస్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన సన్మానం జరిపారు. కాగా సిఎం కేసీఆర్ ప్రగతి భవన్ నుండి కొండగట్టు చేరుకోగానే మొదట హెలిప్యాడ్ వద్ద రాష్ట్రమంత్రులు ఇంద్ర కరణ్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్ సిఎంకు స్వాగతం పలికారు. అనంతరం కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, జడ్‌పి చైర్మన్ వసంత, ప్రభుత్వ విప్ భాను ప్రసాద్, చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, ఎమ్మెల్సీ రమణ, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బాల్క సుమన్, జీవన్ రెడ్డి, సిఎంఓ కార్యదర్శి స్మీత సబర్వాల్, ప్రత్యేక కార్యదర్శి భూపాల్ రెడ్డి, దేవాదాయ శాఖ కమీషనర్ అనిల్ కుమార్, జిల్లా కలెక్టర్ యాస్మీన్ భాష, అదనపు కలెక్టర్లు మంద మకరంద్, బిఎస్ లత, ఆలయ ఈవో టంకశాల వెంకటేష్, ఆర్కిటెక్ట్ ఆనంద సాయి లు పాల్గొన్నారు.





## 129 మందికి కంటి పరీక్షలు

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం ఆవరణంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరంలో బుధవారం 129 మందికి కంటి పరీక్షలు చేసి 26 మందికి రీడింగ్ అద్దాలు అందజేసినట్లు వైద్యాధికారి నిస్సీక్రిష్టినా తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపు వైద్యాధికారి డాక్టర్ స్వప్న,ఏఎంఎంలు,ఆశాలు పాల్గొన్నారు.

## భవిష్యత్తు లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని చదవాలి



**ధర్మపురి, ప్రభాతవార్త :** విద్యార్థులు ఒక ప్రణాళిక ఏర్పాటు చేసుకొని భవిష్యత్తు లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని అందుకు తగిన విధంగా చదవాలని ఎల్ఐసి సీఈవో, మోటివేషనల్ స్పీకర్ సంగనభట్ల దివాకర్ అన్నారు. స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ధర్మపురికి చెందిన ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలకు చెందిన పదవతరగతి విద్యార్థినీ విద్యార్థులకు బుధవారం బ్రాహ్మణ సంఘ భవనంలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు స్పీకర్ దివాకర్ పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరికి విజయం సాధించాలనే బలమైన కోరిక ఉండాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి ఎంతోమంది పేద విద్యార్థులు ఐఏఎస్ సాధించారని వారి వివరాలను పిపిటి ద్వారా చూపిస్తూ స్ఫూర్తి కల్పించారు. కొందరు విజయాలు సాధించిన జీవిత చరిత్రను వివరించారు. అలాగే ఆరోగ్య సూత్రాలను సైతం పాటించాలని సూచించారు. కాగా ఇట్టి కార్యక్రమానికి ధర్మపురికి చెందిన పెండ్యాల పృథ్వీధర్ తన కుమారుని జన్మదినం సందర్భంగా ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఇందారపు రామకృష్ణ, డిసి జక్కు రవీందర్, పైడి మారుతి, సిరుపతి రాజన్న, సంగనభట్ల దినేష్, ఇందారపు రాంకిషన్, జక్కు దేవేందర్, రంగ హరినాథ్, కాసర్ల వెంకటరమణ పాల్గొన్నారు.

# దేశంలో బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయి

- సిఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడు
- బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయమే
- గతేడాది కేటాయించిన నిధుల్లో నుండి ఒక్కరికైనా దళితబంధు ఇచ్చారా
- ఇక్క డబుల్ బెడ్‌రూం ఐనా నిర్మించారా అని నిలదీత..
- మంత్రి కొప్పుల ఈశ్వర్ శ్వేతపత్రం విడుదల చేయాలి
- 2022-23 బడ్జెట్‌లో కేటాయించిన నిధుల్లో
- ఒక్క డబుల్ బెడ్‌రూం ఇల్లు ఐనా నిర్మించారా
- పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** దేశంలో బిజెపి,బిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తూ పరిపాలన చేస్తున్నాయని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో బుధవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.కాంగ్రెస్ పాలనలో దశాబ్దాల తరబడి దేశ సంపద పెంపొందించేలా,బలహీన వర్గాలు,నిరుపేదలకు ఉపాధిలో ప్రాధాన్యత కల్పించి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రోత్సహించామన్నారు. యూపిఏ పాలనలో గ్రామీణ నిరుపేదలు,వ్యవసాయ రంగ కూలీలకు ఉపాధి కల్పించేందుకు మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టామని గుర్తు చేశారు.నిరుపేద వర్గాల ఆకలి తీర్చేందుకు తీసుకువచ్చిన ఆహార భద్రత చట్టం నేడు ఉచిత బియ్యం పంపిణీ మార్గదర్శకం అయిందన్నారు.పాలనలో పారదర్శకత కోసం సమాచార హక్కు చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు.రూ.5 లక్షల కోట్ల పబ్లిక్ రంగ సంస్థలను అమ్మకానికి పెట్టారన్నారు. ఎనిమిదేళ్లలో కేంద్ర ప్రభుత్వం ప్రజల కోసం చేసింది ఒక్కటైనా ఉంటే చెప్పాలని అన్నారు.తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి లాగారని,బడ్జెట్ నిధుల కోసం ప్రభుత్వ భూములు అమ్మకానికి పెట్టడం ప్రభుత్వ దివాలా కో నిదర్శనం అని దుయ్యబట్టారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల్ని అమ్ముతోందని,రాష్ట్రంలో ప్రభుత్వ భూములు అమ్మకానికి పెడుతోందని విమర్శించారు.2022-23 బడ్జెట్లో దళితబంధు కోసం రూ.17700 కోట్లు కేటాయించిన ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు.నియోజకవర్గానికి 1500 మందికి చెప్పున 119 నియోజకవర్గాల్లో నిరుపేద దళిత యువతకు ఉపాధి కల్పించేందుకు నిధులు కేటాయించి ఒక్క యూనిట్ కూడా మంజూరు చేయలేదు.కనీసం లబ్దిదారులను గుర్తించలేదన్నారు. అవే నిధులను 2023-24కు కేటాయించారన్నారు. 2022-23లో ఎంత మందికి దళితబంధు విడుదల చేశారో మంత్రి కొప్పుల ఈశ్వర్ శ్వేతపత్రం విడుదల చేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి దళితుల సంక్షేమం పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా గతేడాది లబ్దిదారులను కలుపుకొని 3000 మందికి దళిత బంధు ఇవ్వాలని అన్నారు.2014లో డబుల్ బెడ్‌రూం ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల అంచనా వ్యయంతో ప్రణాళికలు రూపొందించగా,2023లో ఇంటి నిర్మాణ వ్యయం రెట్టింపు కాగా రూ.3 లక్షలకు కుదించారని అన్నారు. 2022-23లో రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3000 మంది చొప్పున 4 లక్షల ఇళ్లు నిర్మిస్తామని చెప్పి ఒక్క ఇళ్లు కూడా నిర్మించలేదన్నారు.ఒక్క లబ్ది కూడా గుర్తించలేదని అన్నారు.విధివిధానాలు రూపొందించలేదని విమర్శించారు. మళ్లీ నియోజకవర్గానికి 3000 డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మిస్తామంటున్నారని, రాష్ట్రంలో బిఆర్ఎస్,కేంద్రంలో బిజెపి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరినాగభూషణం, పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా మధు,చందా రాధాకిషన్, పిసిసి ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ చాంద్‌పాషా, నక్క జీవన్, కాంగ్రెస్ మైనార్టీ పట్టణ అధ్యక్షుడు నేహాల్, మహిపాల్ పాల్గొన్నారు.

## బిజెపి పోరాటాల వల్లనే

# తలొగ్గుతున్న ప్రభుత్వం

- బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ



**వేములవాడ, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ తెలంగాణలో చేస్తున్న పోరాటాల వల్లనే రాష్ట్ర ప్రభుత్వం కొన్ని విషయాల్లో తలొగ్గుతుందని బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ అన్నారు. ప్రజాగోస బిజెపి భరోసాలో భాగంగా ప్రజల్లో బిఆర్ఎస వైఫల్యాలను ఎండగడుతూ నిర్వహిస్తున్న స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్‌లో భాగంగా బుధవారం శక్తి కేంద్రం ఇంచార్జి అన్నారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంజనీనగర్‌లో స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ వేములవాడ దేవాలయానికి రావలసిన నిధులు, పట్టణంలో ఇప్పటికీ డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం కాకపోవడంతో పాటు ప్రజలను అనేక రకాలుగా ఇబ ్బంది పెడుతుందని ఆరోపించారు. రాష్టం ప్రాంతం బాగుండాలంటే నరేంద్ర మోడీ సుపరిపాలన తెలంగాణలో ఉండాలన్నారు. తెలంగాణలో బిజెపిని ఆశీర్వదించి బిజెపికి మద్దతు తెలపాలన్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, మాజీ సెస్ చైర్మన్ అల్లాడి రమేష్, సమావేశాల ఇంచార్జి గోపు బాలరాజు, బిజెపి పట్టణ అధ్యక్షుడు కౌన్సిలర్ రేగుల సంతోష్‌బాబు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సంటి మహేష్, నాయకులు పిట్టల నాగరాజు, పిన్నింటి హన్మాండ్లు, నాయకులు పిట్టల నాగరాజు, పిన్నింటి హన్మాండ్లు, నామాల శేఖర్, బిళ్ళ కృష్ణ, గుడిసె మనోజ్, సగ్గు రాహుల్, తుమ్మడి దేవరాజు, నాగుల బాలరాజు, పుప్పాల మోహన్, గుండం బాలు